1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | ఫిబ్రవరి 15, 2024 | www.navatelangana.com

'నరాల వరలక్ష్మికి డాక్టరేట్ ప్రదానం'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రపంచ వ్యాప్తంగా విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న హైదరాబాద్‌కు చెందిన నరాల వరలక్ష్మికి ప్రతిష్టాత్మక 'గౌరవ డాక్టరేట్' ను కేంద్ర ప్రభుత్వ పద్మశ్రీ అవార్డు గ్రహీత జితేందర్ సింగ్ శుంటి చేతుల మీదుగా బుధవారం అందజేశారు.వరలక్ష్మి వివిధ కంపెనీలకు సెక్రెటరిటీగా, కేంద్ర ప్రభుత్వ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టేటివ్ కమిటీ సభ్యురాలిగా, ఇన్సోల్వెన్సీ ప్రొఫెషనల్ గా, రిజిస్టర్డ్ వాల్యర్‌గా సేవలు అందించడంతో పాటు, పలు సంస్థల సహకారంతో విమెన్ ఎంపవర్మెంట్, ఎంట్రప్రెన్యూర్‌షిప్, స్టార్ట్ అప్ లకు తన వంతు సహాయ సహకారాలు అందించినట్లు ఆమె తెలిపారు. నిరుపేద యువతీ, యువకులకు ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందిం చేందుకు స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. తనకు గౌరవ డాక్టరేట్ రావడానికి సహకరించిన యూనివర్సిటీ, సెలక్షన్ కమిటీ, అవార్డు అందించిన జితేందర్ సింగ్ శుంటిలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి



నవతెలంగాణ-ధూల్ పేట్

16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని గౌలిగూడ, ఉస్మాన్ షాహీ ప్రాంతాలలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు గోషా మహల్ జోన్ సీఐటీయు కన్వీనర్ కె. జంగయ్య పిలుపు నిచ్చారు. సీఐటీయు జోన్ కమిటీ ఆధ్వర్యం లో సమావేశమై పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 16న దేశవ్యాప్త సమ్మె అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

'మోటార్ వాహనాల చట్టం-2019ను రద్దు చేయాలి'

- 16న ఆటో, క్యాబ్, లారీ, డీసీఎం వాహనాల బంద్‌ను జయప్రదం చేయండి
- తెలంగాణ రాష్ట్ర మోటర్ ట్రాన్స్ పోర్టు వెహికిల్స్ జేఏసీ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటార్ వాహనాల చట్టం-2019, హిట్ అండ్ రన్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర మోటర్ ట్రాన్స్‌పోర్టు వెహికిల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది.ఈ మేరకు బుధవారం హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ బి.వెంకటేశం (ఏఐటీయూసీ), అజయ్‌బాబు సీఐటీయు), వి. మారయ్య (బీఆర్‌టియు), ప్రవీణ్ (ఐఎఫ్‌టియు), ఎం. ఎ.సలీం, మిర్జా రఫత్‌బేగ్, లారీ యజమానుల సంఘం, రాజేందర్ రెడ్డి, క్యాబ్ జేఏసీ నాయకులు సల్లావుద్దీన్, నగేష్, సతీష్, బి.తిరుమలేష్ గౌడ్, దూపం ఆంజనేయులు, బి.రాజుగౌడ్, కిరణ్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని గత 10 సంవత్సరాల నుంచి పెరగని ఆటో క్యాబ్ మీటర్ చార్జీలను పెంచాలని, రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల నష్టపోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కొత్త ఆటో పర్మిట్లు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన రవాణా రంగ కార్మికులకు వృద్దాప్య పింఛన్లు ఇవ్వాలని, ఆటోలకు ప్రభుత్వమే ఉచిత ఇన్సూరెన్స్‌ను ప్రవేశపెట్టాలని, అక్రమంగా తిరుగుతున్న ఓలా, ఊబర్, రాపిడో టూవిల్లర్‌లను నిషేధించాలని, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఉచిత యాప్‌ను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం 16న ఆటో, క్యాబ్, లారీ, రాష్ట్ర వ్యాపితంగా బంద్ చేసి నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ బంద్ లో రవాణా రంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సి.హెచ్.జంగయ్య, యం.డి.ఉమర్‌ఖాన్, క్రిష్ణమూర్తి, ఎ.బిక్షపతి యాదవ్, క్రిష్ణయ్య, ఎస్.కె.లతీఫ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్పోరేట్, మతతత్వ విధానాలను వ్యతిరేకించాలి

- కార్మిక రైతాంగ ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టిన గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలి
- ప్రజా, కార్మిక సంఘాల పిలుపు



నవతెలంగాణ-ముషీరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న కార్పోరే ట్ మతతత్వ విధానాలను పూర్తిస్థాయిలో వ్యతిరేకించాలని కార్మిక రైతాంగ ప్రజా సమస్యల పరిష్కారానికి 16న చేపట్టిన గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని ప్రజా కార్మిక స్వతంత్ర సంఘాల ఫెడరేషన్లు పిలుపునిచ్చాయి. ఈ మేరకు బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రాక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరు రాములు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. కోటంరాజు, ఐ ఎఫ్ టీయు సెంట్రింగ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎండి చాంద్ పాషా, ఎండి మక్బూల్, కె రామప్ప, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం ప్రవీణ్ కుమార్, జి పరమేష్, సిహెచ్ శ్రీనివాసులు, ఐఎఫ్‌టీయు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అనురాధ, హనుమేష్, బీఎన్‌ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామిల్ల ఐలయ్య, సీఐటీయు హైదరాబాద్ సౌత్ సెక్రెటరీ జంగయ్య, హైదరాబాద్ సెక్రెటరీ బి.రాజు, ఏ రాజు, తదిత రులు పాల్గొన్నారు. మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలైన కార్మికులు రైతుల సామాన్య ప్రజల సమస్యలు పరిష్కరించక పోగా వాటిని పెంచి పోషించి భారత్ వెలిగిపోయేలా చేసిందన్నారు. కార్మికుల వేతనాలు 20% పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు కార్మిక వర్గాలు పోరాడి సాధించు కున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోట్లుగా మార్చి 12 గంటల పని విధానం అమలు చేస్తూ పోరాడి సాధించుకున్న హక్కులను హరించి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవన ఇతర నిర్మాణ కార్మికుల సమగ్ర కేంద్ర చట్టాలను రక్షించాలన్నారు. వాటిని పకడ్బందీ గా అమలు చేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయా లని డిమాండ్ చేశారు. భవన నిర్మాణంలో వాడే ఇసుక ఇటు క సిమెంట్ స్టీల్ పెయింట్ తదితర ముడి సరుకు ధరలను నియంత్రించాలని కోరారు. అనుభవం లేని కార్మిక మంత్రిని నియమించి రాష్ట్రంలోని 25 లక్షల నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని తెలిపారు. కార్మిక వ్యతిరేక నియం తృత్వ కార్పొరేట్ మతతత్వ అనుకూల విధానాలను దుందు దుకుగా అమలు చేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీజేపీ కు హటావో దేశ్‌కు బచావో నినాదంతో 16న జరిగే గ్రామీణ బంద్‌లో ప్రతి ఒక్క కార్మికుడు స్వచ్ఛం దంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి



- సీఐటీయు నగర నాయకులు జి.విఠల్

నవతెలంగాణ-ధూల్‌పేట్

కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధాన నశించాలని సీఐటీయు నగర నాయకులు జి.విఠల్ అన్నారు. సీఐటీయు కార్వాన్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో జియాగూడ కమేల ఆటో డ్రైవర్స్‌కు కర పత్రాలు పంపిణీ చేసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రజలకు గత పదేళ్లుగా చేసిందేమీ లేదన్నారు. రైతంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. భరత్ వెలిగిపోతుందని గొప్పలు చెప్పుకుంటూ, మాయ మాటలతో మోసం చేస్తుందన్నారు. అధికారంలోకి రావడం కోసం బీజేపీ కుట్రపూరిత ప్రయత్నాలు చేస్తుందన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, నేటికీ ఉద్యోగ కల్పన కల్పించలేక పోయిందన్నారు. నిరుద్యోగశాతం 50 సంవత్సరాలుగా గరిష్ట స్థాయికి చేరిందని ఆరోపించారు. బీజేపీ ప్రతి పేదవాడి అకౌంట్ లోకి రూ.15 లక్షలు వేస్తానని హామీ ఇచ్చి ఇప్పటికీ ఏ ఒక్కరి అకౌంట్‌లోకి డబ్బులు వచ్చిన దాఖలాలు లేవన్నారు. అధిక ధరలు పెంచడంలో ముందుందన్నారు ఏ రాష్ట్రంలో ఎన్నికలు వస్తాయో ఆ రాష్ట్రంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గుతున్నాయన్నారు. సామాన్య ప్రజలు ధరలు పెరగుదలతో ఇబ్బంది పెడుతూ బడా పెట్టుబడిదారులకు దారాదత్తం చేస్తుందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదని, కార్పొరేట్ ప్రభుత్వంలా వ్యవహరిస్తోందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ బీజేపీ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె జయప్రదం చేయాలని ఆటో కార్మికుల్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు కార్వాన్ జోన్ కన్వీనర్ కళ్యాణ్, కో కన్వీనర్ చుక్క నరసింహ, నాయకులు డి యాదయ్య, కమేల ఆటో యూనియన్ కార్యదర్శి ఎస్ మల్లేష్, ఆటో డైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల పట్ల నిర్లక్ష్యం తగదు..

- దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేద్దాం: సీఐటీయు



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఆశ వర్కర్ల పట్ల నిర్లక్ష్యం తగదని సీఐటీయు సౌత్ జిల్లా అధ్యక్షులు ఎం మీన, కార్యదర్శి ఎం శ్రావణ్ కుమార్ లు అన్నారు. సీఐటీయు సౌత్ జిల్లా ఆధ్వర్యంలో మలక్ పేట్, యాపత్ పుర జోన్ లలోని ఆశ వర్కర్ల యూపీఎస్సీ సెంటర్లలో సమ్మె నోటీసులు మెడికల్ ఆఫీసర్ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 18 సంవత్సరాల నుండి పేద ప్రజలకు సేవలు అందిస్తున్నా ఆశ వర్కర్లు సమస్యలను పరిస్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఆశాలకు గతంతో పోలిస్తే పనిగంటలు పని భారం పెరిగిందన్నారు. కానీ ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం మాత్రం నేటికీ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేయలేదన్నారు. ఉదయం లేచిన దగ్గర్నుండి రాత్రి పడుకునేంత వరకు ఆశలు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ పనులు చేస్తున్నారన్నారు. డెలివరీల సందర్భంగా రెండు మూడు రోజుల్లో కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద ఆశాలు పడి కాపులు కాస్తున్నారన్నారు. మరోవైపు నిత్యవ సర వస్తువుల ధరలు అంటుతున్నాయన్నారు. ఈ పరిస్థితు ల్లో కనీస వేతనం రూ.26వేలు ఉంటేనే ఒక కుటుంబం బతికే పరిస్థితి ఉందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఆశలకు కేవలం 3 వేలు మాత్రమే చెల్లిస్తున్నదన్నారు. 16న గ్రామీణ భారత్ బంద్‌ను ఆశలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రిసొనెన్స్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

డీఐఈఓ వడ్డెన్నకు వినతిపత్రం అందజేసిన ఎస్‌ఎఫ్‌ఐ



నవతెలంగాణ-సీటీబ్యూరో

హిమాయత్ నగర్, ఎస్సార్ నగర్‌లో రిసోనెన్స్ కళాశాల ఎలాంటి పర్మిషన్ లేకుండా నడిపిస్తున్నారని, చర్యలు తీసుకోవాలని డీఐఈఇ వడ్డెన్నకు ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కే.అశోక్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే తల్లిదండ్రులను మోసం చేస్తూ లక్షల రూపాయలు ఫీజులు పెట్టి అడ్మిషన్ దందా చేస్తున్నారని, ఇంటర్మీడియట్ బోర్డు ప్రకారం ఎలాంటి ప్రకటనలు చేయవద్దని ఉన్న రిసోనెన్స్ యాజమాన్యం హిమాయత్ నగర్, ఎస్సార్ నగర్ పరిధిలో మెట్రో పిల్లర్లకి 2023-24 అడ్మిషన్లు ప్రారంభమయ్యా యని ప్రకటనలు చేస్తున్నారన్నారు.. హిమాయత్ నగర్ ఎస్సార్ నగర్‌లో ఉన్నటువంటి కళాశాల బిల్డింగులకి ఎలాంటి పర్మిషన్ లేకుండా ఉన్నాయని, చర్యలు తీసు కోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఈసందర్భంగా డీఐఈఓ సానుకూలంగా స్పందిస్తూ హిమా యత్ నగర్, ఎస్సార్ నగర్ కాలేజీలకు నోటీసులు ఇచ్చి మూ సివేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక మంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా జిల్లా ఉపాధ్యక్షులు నాగేందర్, శ్రీమన్ స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రియ భరతనాట్యం నయనానందకరం



నవతెలంగాణ కల్చరల్

హావ భావాలు పలికించే నేత్రాలు పాదముద్రలలో లాలిత్యం నర్తనంలో చురుకు వెరసి సాయి శ్రియ భరత నాట్యం ప్రేక్షకులకు నయనానంద కలిగించింది. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై నాట్య తరంగ నాట్య సంస్థ నిర్వహణలో ప్రముఖ భారతనాట్య గురువు శుభ ధనంజయ శిష్యురాలు సాయి శ్రియ ఏనుగు భారత నాట్య అరంగ్రేటం జరిగింది. శ్రియ తొలి అంశంగా గణేషస్తుతి ప్రణమామ్యాహంతో ఆరంభించి నర్తకులకు పరీక్ష వంటిదైన అలరిపు జతి స్వరంలో పద కర ముద్రలలో ప్రతిభ కనబరిచారు. దేవి శ్రీదేవి వాగ్దేవి అంశంను రసభరితంగా నర్తించారు. ముఖ్య అతిథిగా విశ్రాంత సివిల్ సర్వీస్ అధికారి రెంటాల చంద్ర శేఖర్ మాట్లాడుతూ శ్రియ నర్తనం భవిష్యత్తు లో గొప్ప కళాకారిణి గాదేశానికి పేరు తెగలరన్నారు. సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం నాట్య గురువు డాక్టర్ ఉషా గాయత్రి డాక్టర్ పీ. రమా దేవి తదితరులు తమ అభినందనలు గురువుకు శిష్యురాలుకు తెలిపారు.

'విదేశీ సంస్కృతి వీడాలి..'

- పుల్వామా వీర జవాన్‌లకు నివాళి



నవతెలంగాణ-ధూల్‌పేట్

విదేశీ సాంస్కృతి యువత వీడాలని ఏబీవీపీ చార్మినార్ నగర కార్యదర్శి రాహుల్ అన్నారు. కోఠి జిల్లాలోని స్థానిక సిటీ కళాశాల శాఖ ఆధ్వర్యంలో 2019 సంవత్సరంలో జరిగిన పుల్వామా దాడులలో వీర మరణం పొందిన జవాన్‌లను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విదేశీ సాంస్కృతి వీడి, యువత మన సాంస్కృతి నీ ఆచరించాలన్నారు. వాలెంటైన్స్ డే పేరిట అనేక మంది అమ్మాయిలు బలవన్మరణంకు, అత్యాచారాలకు గురవుతున్నారన్నారు. అమర వీరులు సిఆర్‌పీఎఫ్ జవాన్‌ల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరిస్తూ అసంఘటిత కార్యక్రమలకు దూరంగా ఉండాలన్నారు. దేశం పట్ల దేశ భక్తి తో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రవంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్, కళాశాల కార్యదర్శి జితేందర్, కళాశాల ఉపాధ్యక్షుడు విగ్నేష్ విద్యార్థి నాయకులు అఖిల్, మధు, మహేష్, విజయ్, కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

కులగణనకు అన్ని రాజకీయ ప్రతిపక్ష పార్టీలు ఐక్యం కావాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ



నవతెలంగాణ-ముషీరాబాద్

కులగణనకు అన్ని రాజకీయ ప్రతిపక్ష పార్టీలు ఐకమత్యం కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం విద్యానగర్ బీసీ భవన్ నుంచి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. కులగణన చేయాలని, బీసీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, స్కాలర్షిప్‌లు పెంచాలని, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి బీసీ స్టడీ సర్కిల్ మంజూరు చేయాలని, స్కాలర్షిప్, ఫీజులు బకాయిలు చెల్లించాలని బకాయిలు లేకుండా గ్రీన్ ఛానల్‌లో పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాజకీయ ప్రతిపక్ష పార్టీలు వచ్చే పార్లమెంటు సమావేశంలో ఐకమత్యంతో ఒక్కటే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు.

భాగ్యనగర జీవన తరంగాలులో హృదయ రాగాలు



నవతెలంగాణ-కల్చరల్

భాగ్యనగరం పలు సంస్కృతులు భాషలకు నిలయమని ఆంజనేయులు తన హదయ రాగాలలో భిన్న ప్రజా జీవన తరంగాలు అక్షర రూపంలో తెచ్చారని ప్రముఖ చలన చిత్ర దర్శకుడు బి.నర్సింగ్‌రావు అన్నారు. ఎన్.టీ.ఆర్. స్టేడి యంలో గద్దర్ ప్రాంగణంలో జరుగుతున్న జాతీయ పుస్తక ప్రదర్శనలో రవ్వా శ్రీహరి వేదికపై ప్రముఖ జర్నలిస్ట్ ఆంజనేయులు రచించిన హదయరాగాలు సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా నర్సింగ్ రావు సంపుటిని అవిష్కరించి మాట్లాడారు. గతంలో హైదరా బాద్ చరిత్ర తెలుసుకొనేందుకు సలామ్ హైదరాబాద్ గ్రంథం చదువే వారని నేడు హదయ రాగాలు కూడా అందుబాటులోకి వచ్చిందన్నారు. ఉస్మాన్ అలీ ఖాన్ పాలన నుంచి ఇప్పటి వరకు హైదరాబాద్ విశేషాలు మారిన రూపురేఖలు ఆంజనేయులు సంపుటిలో పొందుపరిచారనీ వివరించారు. జర్నలిస్ట్ విజయ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయులు జర్నలిస్ట్ ఒత్తిడిలో కూడా రచనలు చేయ టం ఆయనలోని అక్షర ప్రేమకి నిదర్శనమన్నారు. బుక్ ఫెయిర్ అధ్యక్షుడు జూలూరి గౌరీశంకర్ అధ్యక్షత వహిం చిన సభలో మానవ హక్కుల నేత గుర్నాథ్, సామాజిక ఉద్యమ కారులు రియాజ్ పాల్గొనగా బుక్ ఫెయిర్ ఉపాధ్యక్షుడు కోయ చంద్ర మోహన్ వందన సమర్పణ చేశారు.

సున్నితమైన పదాలతో లోతైన భావాలను పిలుపు పుస్తకంలో కవి వ్యక్తం చేయడం గొప్ప విషయం

కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్



నవతెలంగాణ-ముషీరాబాద్

సున్నితమైన పదాలతో లోతైన భావాలను కవి పిలుపు పుస్తకంలో వ్యక్తం చేశారని కేంద్ర సాహిత్య ఆకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ తెలిపారు. ఎన్టీఆర్ స్టేడియంలోని జరుగుతున్న హైదరా బాద్ నేషనల్ బుక్ ఫెయిర్‌లో అమృత రాజ్ రచించిన పిలుపు పుస్తక కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సున్నితమైన పదాలతో లోతైన భావాలను కవి పిలుపు పుస్తకంలో వ్యక్తం చేయడం గొప్ప విషయమన్నారు. ఆయన రచించిన ప్రతి కవిత సామాజిక సృజనతో కూడుకున్నవే అన్నారు. అమృత రాజ్ నిజమైన ప్రజాకవి అని మహిళా పక్షపాతి అని అతను భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలుగా తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రముఖ రచయిత్రి మెర్సీ మార్గరెట్ మాట్లాడుతూ కవి మనుషుల పట్ల తనకున్న ప్రేమ ఆవేదన ఆక్రోషం తన కవితల్లో చూపించారని మెచ్చుకున్నారు. తనకు కనబడ్డ ప్రతి అన్యాయాన్ని సమాజంలోని అవమానియాలను కవిత్వ రీకరించారని తెలిపారు. పుస్తక రచయిత అమృతరాజు మాట్లాడుతూ ఈ సామ్రాజ్యవాద కాలంలో మనిషిని ఎలా నాశనం చేస్తున్నారో చెప్పడమే లక్ష్యంగా తన కవిత్వాలు ఉంటాయని తెలిపారు.

నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

కోఠి బ్యాంక్ స్ట్రీట్ జీహెచ్ఎంసీ మోడల్ మార్కెట్ ఎదురుగా ఉన్న శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ నల్ల పోచమ్మ టెంపుల్ అసోసియేషన్ చైర్మెన్ శ్రీకాంత్, అధ్యక్షుడు విట్టల్, కార్య దర్శి టీ.విజయ్ కుమార్, కోశాధికారి ఆర్ రవీందర్, బి.సత్యం పంతులు, ఎం శ్రీనాథ్, సిహెచ్ బ్రహ్మం, ఆర్ మురళీకృష్ణ, ప్రమోద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

రూబీ స్టీవెన్సన్‌కు అవార్డు ప్రదానం



నవతెలంగాణ-అంబర్‌పేట:

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్సన్ కు బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అవా ర్డు లభించింది. సమాజ సేవలో ఈ అవార్డు లభించింది. తిరుపతిలో జరిగిన సాహిత్య అకాడమీ కార్యక్రమంలో అకాడమీ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ ఆయనకు అవార్డు ప్రదానం చేశారు.

భార్యను హత్య చేసిన వ్యక్తికి జీవిత ఖైదు

నవతెలంగాణ-ముషీరాబాద్

తన భార్యను అతికిరాతకంగా హత్య చేసిన బాలకృష్ణ అనే వ్యక్తికి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపిన విరాల ప్రకారం బాగ్‌లింగంపల్లిలోని అచ్చయ్య నగర్‌లో నివాసముండే రజిని, బాలకృష్ణ దంపతులకు 2004 సంవత్సరంలో వివాహం జరిగింది. బాలకృష్ణ వేరే స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకొని వేరే వివాహం చేసుకోవాలని ఉద్దేశంతో 9వ నెల 27వ తేదీ 2013న అర్ధరాత్రి సమయంలో తన భార్య అయిన రజినినీ కత్తితో మెడపై పొడిచి హత మార్చాడు. ఈ సంఘటనపై చిక్కడపల్లి పోలీసులు అప్పటి ఇన్‌స్పెక్టర్ ఎమ్ రాజు కేసు నమోదు చేసిన చార్జిషీట్ దాఖలు చేయగా నాంపల్లి మూడవ అడిషన్ మెట్రో పాలిటన్ స్పెషల్ జడ్జ్ జే.కవిత వాదోపవాదనలు విన్న తర్వాత నిందితుడు బాలకృష్ణను దోషిగా నిర్ధారించి నిందితుడికి జీవిత ఖైదు శిక్ష విధించారు.

హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో విద్యార్థుల నృత్యాలు



నవతెలంగాణ-ముషీరాబాద్

ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న హైదరాబాద్ నేషనల్ బుక్ ఫెయిర్ లో విద్యార్థులు తమనృత్యాలతో పుస్తక ప్రేమికులను ఎంతో ఆకట్టుకుంటున్నారు. తమ నృత్యంతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను, సర్టిఫికెట్స్‌ను అందించారు. ప్రముఖ సినీ దర్శకుడు నర్సింగ్ రావు, హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు జూలూరు గౌరీ శంకర్, సెక్రటరీ ఆర్ వాసు, ఉపాధ్యక్షులు కోయా చంద్ర మోహన్, చొక్కాపు వెంకట రమణ, అనీల తదితరులు.



వసంత పంచమి వేడుకలో పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ హనుమంతరావు, ఆలయ కమిటీ సభ్యులు గడ్డం లక్ష్మణ్ గౌడ్, శ్రీధర్ గౌడ్, చెంగలి సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

సెలవు దినంగా ప్రకటించడం హర్షదాయకం

రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు..

సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబు నాయక్



నవతెలంగాణ-సీటీబ్యూరో

గత కొన్ని సంవత్సరాలుగా అలుపెరుగని పోరాట ఫలితంగానే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని కాంగ్రెస్ ప్రభుత్వం సాధారణ సెలవు ప్రకటించడం యావత్తు తెలంగాణ లంబాడి ప్రజలకు హర్షించదగ్గ విషయమని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబు నాయక్ అన్నారు. బంజారా ప్రజల తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బంజారా ప్రజలందరూ సేవా లాల్ మహారాజ్ జయంతిని ప్రతి ఒక్కరు కుటుంబసభ్యులతో పండుగలా జరుపు కోవడం ఒక శుభ పరిణామంగా భావిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను బంజారా ఉద్యోగస్తులు, సేవాలాల్ సేన సైనికులు తమ తమ మండల జిల్లా స్థాయిలో వేడుకలను జరుపుకోవాలని సూచించారు.

అంబర్‌పేటలో టీ స్టాల్ నిర్వాహకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-అంబర్‌పేట:



టీ స్టాల్ పెట్టుకొని జీవనం సాగించే ఓ వ్యక్తి అంబర్‌పేట పిఎస్ పరిధిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర నాందేడ్ మాలేగావ్‌కు చెందిన దేవిదాస్ సోపాన్ వయస్సు (34) గోల్నాక శాంతినగర్‌లో నివాసము ఉంటూ కాచిగూడ రైల్వే స్టేషన్ సమీపంలో టీ స్టాల్ నిర్వహిస్తున్నారు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అతని భార్య పిల్లలతో పాటు ఇటీవల మహారాష్ట్రలోని తన స్వగ్రామానికి వెళ్ళింది. ఈ క్రమంలో ఈ నెల 13న మంగళవారం రాత్రి దేవి దాస్ తన ఇంట్లోని ఫ్యానుకు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అంబర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యే లాస్య నందితను పరామర్శించిన కేటీఆర్



నవతెలంగాణ-కంటోన్మెంట్

రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలకు గురైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందితను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ పరామర్శించారు. బుధవారం అశోక్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి లాస్యనందిత ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే లాస్యనందిత త్వరగా కోలుకోవాలని కేటీఆర్ ఆకాంక్షించారు. కేటీఆర్‌తో పాటు ఎమ్మెల్యేలు జగదీశ్ రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మహిళ అదృశ్యం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్/ బంజారాహిల్స్

ఓ మహిళ అదృశ్యమైన ఘటన మాసబ్ ట్యాంక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఓవైసీ పుర లక్ష్మి నిలయంలో నివసిస్తున్న నూరి ఖానా అనే మహిళ మానసిక స్థితి సరిగా లేక అనారోగ్యంతో ఉండి ఈనెల 5న ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దాంతో ఆమె తమ్ముడు మహమ్మద్ అజ్మత్ ఖాన్ ఫిర్యాదు చేశాడు. మహిళకు వివాహమై కుమారుడు ఉన్నాడని ,ఇటీవల కాలంలో భర్త క్యాన్సర్ వ్యాధితో చనిపోయాడని, ఆమె కుమార్తె కూడా అనారోగ్యంతో చనిపోవడం జరిగిందని, అప్పటినుండి ఆమె అనారోగ్యం సరిగా లేదని తెలిసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆమె ఇంటి నుండి వెళ్లినప్పుడు బ్లాక్ అండ్ వైట్ బుర్కా, క్రీమ్ కలర్ డ్రెస్‌లో వెళ్ళినట్టు, ఆమె ఎత్తు 5"4 ఉంటుందని, వినికిడి లోపం కూడా ఉందని, ఆమె తెలుగు, హిందీ మాట్లాడగలదని ఎవరికైనా ఆచూకీ తెలిసిన యెడల మాసాబ్ ట్యాంక్ పోలీస్ స్టేషన్ నెంబర్ 040-27853450, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సెల్ నంబర్ 8712571951, 8712661484 నెంబర్లకు తెలియపరచాలని కోరుతున్నారు.

గుండె జబ్బులపై అవగాహనకు 'ది బ్రౌన్ హార్ట్' డాక్యుమెంటరీ

- 19, 25, 30 ఏండ్లు ఉన్నవారు కూడా గుండెపోటుతో మరణిస్తున్నారు
- ఇండో అమెరికన్ ఫిల్మ్ మేకర్, ఫిజిషియన్ డాక్టర్ నిర్మల్ జోషి



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రపంచ దేశాల యువతను జాగృతం చేయడానికి తన వంతు సహకారంగా గుండె జబ్బులతో బాధపడుతున్న భారతీయులలో మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో 'ది బ్రౌన్ హార్ట్' డాక్యుమెంటరీ చిత్రీకరిస్తున్నట్టు ఇండో అమెరికన్ ఫిల్మ్ మేకర్, ఫిజిషియన్ డాక్టర్ నిర్మల్ జోషి తెలిపారు. బుధవారం బంజారాహిల్స్ లోని విరంచి ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రఖ్యాత కార్డియాక్ సర్జన్, విరించి హాస్పిటల్స్ చైర్మెన్ డాక్టర్ ప్రతీక్ భట్నాగర్‌తో కలిసి డాక్టర్ నిర్మల్ జోషి పాల్గొని ప్రసంగించారు.

భారతదేశం ప్రపంచంలోని అత్యుత్తమ వైద్యులను కలిగి ఉందన్నారు. వీరు భారత దేశంతో పాటు యూకే, యూఎస్ఏ, ఆస్ట్రేలియా తదితర దేశాలలో ప్రాక్టీస్ చేస్తున్నారని చెప్పారు. ఎక్కడ పని చేసినా భారతదేశానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెస్తున్నారని తెలిపారు. ఇది ఎంతో గర్వించదగిన విషయం అన్నారు. తాను నిర్మిస్తున్న డాక్యుమెంటరీ పేరు 'ది బ్రౌన్ హార్ట్' అని.. సుమారు 35 నుంచి 40 ఏండ్లు హెల్త్ కేర్‌లో ప్రాక్టీసు చేశానన్నారు.రోగులను జాగ్రత్తగా చూసుకున్నానని తెలిపారు. ఈ సమయంలో రోగిని జాగ్రత్తగా చూసుకున్నప్పుడు,ఒక జీవితాన్ని ప్రభావితం చేయొచ్చన్నారు.డాక్టర్ భట్నాగర్ కూడా ఒక వ్యక్తిని జాగ్రత్తగా చూసుకున్నప్పుడు, ఒకరి జీవితాన్ని ప్రభావితం చేస్తారన్నారు.బ్రౌన్ హార్ట్ అనే కాన్సెప్ట్ అనేక జీవితాలను ఏకకాలంలో ప్రభావితం చేసే చాలా పెద్ద పని దీనిని బ్రౌన్ హార్ట్ అని పిలవడానికి కారణం, భారతీయల హృదయం ప్రత్యేకమైనదన్నారు.

మనలో చాలా మంది త్వరగా గుండె పోటుకు గురవుతున్నారని చెప్పారు. చాలా మంది గుండెపోటుతో మరణిస్తున్నారని ప్రపంచవ్యాప్తంగా భారతీయులకు వచ్చే గుండె పోటులో 50 శాతం 50 ఏండ్ల కంటే తక్కువ వయస్సు ఉన్నవారికేనన్నారు. భారతీయులలో గుండె జబ్బులు ఇతరులతో పోలిస్తే 2 నుంచి 4 రెట్లు అధికంగా ఉందని 19, 25, 30 ఏండ్లు ఉన్న వారు గుండెపోటుతో ఆకస్మికంగా మరణిస్తున్నారని తెలిపారు. తాము డాక్యుమెంటరీని నిర్మించే పనిలో పడ్డామన్నారు. తరచూ బయటకు వెళ్లి ప్రజలతో మాట్లాడుతున్నామని, ఎవరూ మన మాట వినడం లేదని ప్రపంచం లోని అగ్రశ్రేణి గుండె నిపుణులతో మాట్లాడి చిత్రీకరించే పనిని చేపట్టానని చెప్పారు.

అనంతరం ప్రతీక్ భట్నాగర్ మాట్లాడుతూ టీఐఎంపీ బైపాస్ సర్జరీ విస్తృత ప్రయోజనాలను వివరించారు. ప్రామాణిక కేసులలో ఒక శాతం కంటే తక్కువ రిస్క్‌తో చేసిన ఈ సర్జరీ ఇప్పటికే రోగులలో జీవన నాణ్యత పరిమాణాన్ని ఎలా మెరుగుపరిచిందని చెప్పారు.గుండెకు బైపాస్ సర్జరీ అవసరమయ్యే రోగులందరూ గరిష్ట ప్రయోజనాల కోసం ఈ బైపాస్ సర్జరీ చేయించుకోవాలని సూచించారు. ఈ బైపాస్ సర్జరీ రోగికి దీర్ఘకాల జీవితాన్ని ఇస్తుందన్నారు. ఇది బైపాస్ సర్జరీ లేకుండా చేయబడుతుందన్నారు. ఇందులో గుండెను కత్తిరించడం గానీ,గుండెను ఆపడంగానీ, కృత్రిమ గుండె ఊపిరితిత్తుల యంత్రాన్ని ఉపయోగించడంగానీ జరగదన్నారు. కొట్టుకునే గుండెకు శస్త్రచికిత్స చేస్తామన్నారు. దీంతో స్ట్రోక్, కిడ్నీ దెబ్బతినడం, కాలేయం దెబ్బతినడం వంటి అన్ని ప్రమాద కారకాలను మినహాయించగలుగుతామని డాక్టర్ జోషి ప్రశంసలు పొందిన చిత్ర నిర్మాత అన్నారు.

విరించి ఆస్పత్రి వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ వేదుల మాట్లాడుతూ... ఆయన సినిమాలు లండన్‌లోని సత్యజిత్ రే ఫిల్మ్ ఫెస్టివల్‌తో సహా పలు ఉత్సవాల్లో ప్రదర్శించబడ్డాయని తెలిపారు. ఈ చిత్రం కోసం ప్రపంచంలోని ప్రముఖ గుండె నిపుణులను ఇంటర్వ్యూ చేసి వారి అభిప్రాయాలను తీసుకుంటున్నారన్నారు. యూఎస్, యూకేలో షూటింగ్ కంప్లీట్ చేసి ఇప్పుడు ఇండియన్ లెగ్ షూట్ చేస్తున్నారన్నారు.

ఆస్పత్రి సీఈఓ మాట్లాడుతూ...ప్రస్తుతం భారతదేశంలో అనేక ఆస్పత్రుల్లో హృద్రోగా సమస్యలతో బాధపడుతున్న వారిలో లేదా మరణిస్తున్న వారిలో అత్యధికంగా మధ్య వయ స్కుల వారే ఉన్నారని వీరికి అవగాహన కల్పించడమే లక్ష్యంగా విరంచి ఆస్పత్రి రెండు తెలుగు రాష్ట్ర ప్రజలతోపాటు దేశ ప్రజలకు సేవనందించే కార్యక్రమంలో భాగస్వాములు అవుతుందని తెలిపారు.

కుక్కల దాడుల నివారణకు చర్యలు తీసుకోవాలి

- రివ్యూ మీటింగ్‌లో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

కుక్కల దాడుల నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులను డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఆదేశించారు. సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. సికింద్రాబాద్ జోన్ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ముఖ్యంగా గ్రేటర్ ప్రజలు వీధి కుక్కల బారిన పడుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చిన్నపిల్లలపై వీధి కుక్కల దాడులు ఎక్కువగా జరుగుతున్నాయి కావున జీహెచ్ఎంసీలోని వెటర్నరీ అధికారులు వీధి కుక్కల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సికింద్రాబాద్ పరిధిలోని జరుగుతున్న పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్‌లందరూ అధికారులకు సహకరిస్తూ వారి వారి డివిజన్‌లలో అభివృద్ధి పనులు జరిగే విధంగా చూస్తూ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గంలోని కార్పొరేటర్లందరూ, జీహెచ్ఎంసీ అన్ని విభాగ అధికారులు పాల్గొన్నారు.

నిత్యావసర ధరలతో ప్రజల ఇబ్బందులు



- సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి శ్రీనివాస్

నవతెలంగాణ-ఓయూ

కేంద్ర ప్రభుత్వం పెంచిన నిత్యావసర ధరలు వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ అన్నారు. 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో తుకారం గేట్ లోని లేబర్ అడ్డా వద్ద ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చేదిన్ ఆగయా అంటూ అధికారంలోకి వచ్చిన మోడీ నిత్యావసర ధరలు,గ్యాస్ ధరలు ఆకాశానికి ఎత్తి సామాన్య ప్రజలకు సచ్చేదిన్ రోజులు తీసుకొచ్చారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సికింద్రాబాద్ సహాయ కార్యదర్శి కొమురెల్లి బాబు, పాకాల యాదగిరి, గౌరీ నాగరాజు, కాసిం, రంజిత్ సింగ్ ,శంకరయ్య, డేవిడ్ ,యాదగిరి ,శ్రీహరి గౌరీ నాగరాజు, బాలరాజు రామస్వామి, హుస్సేన్, పద్మ వేణు, పాల్గొన్నారు.

'ప్రశ్నించే వారిని సామాజిక ద్రోహులుగా చిత్రీకరిస్తున్నారు'



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రశ్నించే వారిని సామాజిక ద్రోహులుగా చిత్రీకరించడం నేటి సమాజానికి సాధారణమైపోయిందని సాహితీవేత్త గుంటూరు లక్ష్మీనర్సయ్య అన్నారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో భాగంగా ఎన్టీఆర్ స్టేడియం గద్దర్ ప్రాంగణంలోని రవ్వా శ్రీహరి వేదిక బుధవారం సాయంత్రం నేటి సామాజిక పరిణామం - రచయితల స్పందన అన్న అంశంపై సాహిత్య సదస్సు జరిగింది. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ కమ్యునిజం కాటికి చేరింది... సోషలిజం కాష్టంలో మండిపోతోందని ప్రచారం చేయడం ఈ మధ్య ఎక్కువైందన్నారు. ఒకప్పుడు దేవుళ్ల పేరిట రాజకీయం చేసేవారు.... నేడు రామభక్తే.... దేశభక్తిగా చిత్రీకరించే కుట్రలు తీవ్రతరమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని మతాలను సమానంగా చూస్తూ.... అభివృద్ధి చేయాల్సిన ప్రధాని స్థాయి వ్యక్తి కూడా నేడు ఇతర మతస్థుల హక్కులు కాలరాస్తూ...ఒక మతానికి చెందిన వారికి పెద్దపీటవేస్తుండడం దారుణమన్నారు. ఇలా వ్యవహరించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఇప్పటికే ఇంగ్లీష్ స్థానంలో సంస్కృత మధ్యమాన్ని ఉన్నత విద్యలోకి తేవాలన్న కుట్రలు జరుగుతున్నాయని.. దీన్ని వ్యతిరేకించాలని పేర్కొన్నారు. రచయిత జూపాక సుభద్ర మాట్లాడుతూ. మతాల రాజకీయాలు పెరిగిపోతున్న నేపథ్యంలో సమాజం ఎటుపోతుందో అర్థం కావడం లేదన్నారు. నేటికీ ఇతర మతాలపై కొనసాగుతున్న వివక్ష కారణంగా పరిస్థితులు రోజురోజుకూ దిగజారిపోతున్నాయన్నారు. సమాజాంలో చోటుచేసుకున్న వివక్షతలను, అసమానతలను ఖండించాలని రచయితలకు... కవులకు స్పందించే గుణంగా ఉండాలని పాత్రికేయుడు వేణుగోపాల్ తెలిపారు. నవతెలంగాణ పాత్రికేయుడు ఆనందచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు గౌరీ శంకర్, సీనియర జర్నలిస్టు తెలకపల్లి రవి తదితరులు పాల్గొన్నారు

దళిత క్రైస్తవులపై దాడిని ఖండించిన ప్రొ. గాలి వినోద్ కుమార్

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణలోని కోటి మంది క్రైస్తవులు తలుచుకుంటే ఆర్ఎస్ఎస్ గుండాలు అడ్రస్ లేకుండా పోతారని దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొ. గాలి వినోద్ కుమార్ హెచ్చరించారు. బుధవారం తార్నాకలో తన కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గంలోని శంకర్‌పల్లి మండలం జొన్నాడ గ్రామంలో దళిత క్రైస్తవులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దళిత క్రైస్తవులు ప్రతి దాడి చేస్తే తెలంగాణ ఉద్యమం కంటే తీవ్రమైన పరిస్థి తులు ఉంటాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని తగిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ఓయూ ఏసీపీగా గ్యార జగన్

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా విశ్వవిద్యాలయం నూతన ఏసీపీగా గ్యార.జగన్ నియమితులయ్యారు. గతంలో ఆయన ఓయూ పీఎస్ ఇన్‌స్పెక్టర్‌గా సేవాలు అందించారు. అంతకుముందు కీసర ,బొల్లారం, బేగంపేట, ఇన్‌స్పెక్టర్‌గా ఆయన పనిచేశారు. హెచ్ఎండీఏ ఏసీపీ గా పనిచేసి ఆయన ప్రస్తుతం అంబర్ పెట్ పీటీసీగా పనిచేస్తూ బదిలీ పై ఓయూ ఏసీపీగా వస్తున్నారు. పలువురు ఓయూ విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు ఈ సందర్భంగా జగన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



పనులను పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ బుధవారం జీహెచ్ఎంసీ ఈఈ నాగేందర్, డీఈ నాగమణి, ఏఈ సాయి కిరణ్‌తో కలిసి నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులు పరిశీలించారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్ రాథోడ్, అధికారులతో కలిసి గోకుల నగర్‌లో కొత్త రోడ్డు పనులను పరిశీలించారు.



బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించిన మల్కా కొమరయ్య

నవతెలంగాణ-కంటోన్మెంట్

మహేంద్ర హిల్స్‌లో మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ కార్యాలయాన్ని విద్యాసంస్థల అధిపతి, బీజేపీ నాయకుడు మల్కా కొమరయ్య బుధవారం సాయంత్రం ప్రారంభించారు. బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి కార్యాలయంలో ప్రత్యేక పూజలు చేసి బాణాసంచా కాల్చి, స్వీట్లను పంపిణి చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరిలో బీజేపీ భారీ మెజారిటీతో గెలిచి ప్రధా మోడీ నేతత్వంలో అడుగులు వేస్తాం అని అన్నారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విక్రమ్, బీజేవైఎం కంటోన్మెంట్ నాయకులు నరేష్ ,సాయి కుమార్ , విశాల్ ,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు .



షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం మార్చి నెలలో 27, 28 తేదీలలో జాతీయ స్థాయి షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. 'జాష్న్-ఏ-సైన్మా'గా వ్యవహరించే ఈ ఫెస్టివల్‌కు సంబంధించిన పోస్టర్లను బుధవారం ఓయూ వీసీ ప్రొ.రవీందర్ ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. చింత గణేశ్, జర్నలిజం విభాగం హెడ్ డాక్టర్ టి. సతీశ్‌లతో కలిసి పోస్టర్స్ ఆవిష్కరించిన అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా యూజీ, పీజీ విద్యార్థులతో పాటు పరిశోధక విద్యార్థులు సైతం ఈ పోటీల్లో పాల్గొన వచ్చని తెలిపారు. షార్ట్ ఫిల్మ్ రూపొందించే విద్యార్థులకు వారి ప్రతిభను ప్రదర్శించే అవకాశం ఈ ఫెస్టివల్ లో దక్కుతుందని చెప్పారు. ఈ రెండు రోజుల భారీ ఈవెంట్ లో భాగంగా పోటీలు, వర్క్‌షాప్, ప్యానల్ డిస్కషన్స్ వంటివి నిర్వహిస్తామని పేర్కొన్నారు. త్వరలోనే రిజిస్ట్రేషన్లను ప్రారంభిస్తామన్నారు. ఇతర వివరాలకు jashnesainma@gmail.com మెయిల్‌లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొ. విష్ణుదేవ్, ప్రొ. కృష్ణకుమార్, ప్రొ. రామయ్య పాల్గొన్నారు.

నాలాలో బాలుడి మృతదేహం లభ్యం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

అదృశ్యమైన బాలుడు నాలాలో శవమై తేలిన విషాద ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దుర్గ భవాని నగర్‌లో బాలుడు కార్తీక్ (11) మంగళవారం రాత్రి 8 గంటలకు ఆడుకుంటానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లి కనిపించకుండా పోయాడు. అయితే బుధవారం ఉదయం సమీపంలో ఉన్న జీహెచ్ఎంసీ పార్క్ స్థలంలోని నాలాలో బాలుడు మృతదేహం లభించింది. గమనించిన స్థానికులు జూబ్లీహిల్స్ పోలీసులకు సమాచారం తెలిపారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు.. బాలుడి మృత దేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. తల్లిదండ్రులు ఎలాంటి అనుమానం వ్యక్తం చేయలేదు. అయితే పోస్టుమార్టం రిపోర్టు వస్తే కానీ బాలుడిని ఎవరైనా హత్య చేసి నాలాలో వేశారా? లేక ప్రమాదవశాత్తు ఆడుకుంటూ నాలాలో పడిపోయి చనిపోయాడా నిర్ధారించడం జరుగుతుందని, అన్ని విషయాలు కేసు దర్యాప్తులో తెలుస్తాయని జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు.

రాంగోపాల్‌పేట్‌లో పనులు పూర్తి చేయాలి



- కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్
- జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-బేగంపేట

రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో ఎన్నో ఏండ్లుగా పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ బుధవారం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మురుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. అలాగే కమ్యూనిటీ హాల్ పనులు కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎక్కువగా బట్టల బజార్‌కు వచ్చే వారికి మరుగుదొడ్లు లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే రాణిగంజ్ మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు సూచించారు.విక్టోరియా రాణిగంజ్‌లో మొదటి అంతస్తు నిర్మించిన మిగిలిన పనులు పూర్తి కాలేదని.. అలాగే అదనపు అంతస్తు నిర్మించడంతో పాటు జిమ్‌ను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. రాణిగంజ్‌లో తెలంగాణ టూరిజం వద్ద ఉన్న ఖాళీ స్థలంలో మల్టీలెవెల్ పార్కింగ్‌ను అక్కడకు తెస్తే వాహనాల పార్కింగ్ సమస్య తీరుతుందని ఆమె చెప్పారు. పాన్‌బజార్‌లో నిర్మించిన కమ్యూనిటీ హాలుపైన మొదటి అంతస్తు కూడా నిర్మించాలని సూచించారు. శానిటేషన్ వర్కర్లు 40 శాతం తక్కువగా ఉన్నారని వారిని పూర్తిగా నియమించి పారిశుధ్య పనులు మెరుగుపర్చాలన్నారు. జైనులు నివసించే డీవీకాలనీ ప్రవేశం వద్ద ఓ హెూటల్‌లో మాంసాహారం విక్రయిస్తూ వారికి ఇబ్బంది కలిగిస్తు న్నారని.. రోడ్డును ఆక్రమించి క్రయ విక్రయాలు వాటిని వెంటనే తొలగించాలని చెప్పారు. జీరా, మెక్లోడ్డూడా గార్డెన్ల పనులు హడావిడిగా ప్రారంభోత్సవాలు చేసినా వాటి పనులు ఇంకా ప్రారంభించలేదని చెప్పారు. లక్షలు వెచ్చించి నిర్మించిన ఎంజీ రోడ్డులోని గాంధీ విగ్రహం చుట్టూ ఆక్రమణలతో నిండిపోయిందని చెప్పారు. గత 2 ఏండ్ల క్రితం శంఖుస్థాపనలు చేసిన పనులు ఇంకా ప్రారంభం కాలేదన్నారు. కొన్ని కమ్యూనిటీ హాళ్లు స్థానిక నాయకులు కబ్జాలు చేసిన వాటిని స్థానికులకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.

చైన్ స్నాచింగ్ ఘటనపై ముమ్మర దర్యాప్తు

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆక్సిజన్ పార్క్ లో మంగళవారం సాయంత్రం ఇద్దరు మహిళల పై ఆగంతకుడు చైన్ స్నాచింగ్ పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై బుధవారం ఉదయం నుంచే ఓయూ పిఎస్ క్రైమ్ పోలీసులు, సిబ్బంది , ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. పార్క్‌లో ఏమైనా క్లూస్ కోసం క్షుణ్ణంగా పరిశీలించారు. సమీపంలో ఎక్కడ సీసీ కెమెరాల లేక పోవడంతో దర్యాప్తులో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

జోడోయాత్రతో కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ

- కాంగ్రెస్ నాయకులు వేణుగోపాలస్వామి



నవతెలంగాణ-బంజారాహిల్స్

దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర వల్ల కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతున్నదని కాంగ్రెస్ సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ నేత, సీఏ వేణుగోపాల స్వామి అన్నారు. బుధవారం అమీర్‌పేట్ డివిజన్‌లోని బల్కంపేటతో పాటు పలు ప్రాంతాల్లో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రకు మద్దతుగా సికింద్రాబాద్ పార్లమెంటు వ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ సారి ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంటును కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. తాము కాంగ్రెస్ ఫర్ సికింద్రాబాద్ అనే వర్కింగ్ ప్రొఫెషనల్స్‌తో కూడిన వాలంటరీ సంస్థను ఏర్పాటు చేశామని.. ఈ సంస్థ ఆధ్వర్యంలో పార్లమెంటు నియోజక వర్గవ్యాప్తంగా ఉన్న డివిజన్లలోని ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపనున్నా మని తెలిపారు. ఈ పాదయాత్రలో హర్షగౌరీ,రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఓపీడీ కార్డుతో రోగులకు ప్రయోజనాలు



- జాయింట్ సీపీ (అడ్మినిస్ట్రేషన్) జే.పరిమళ హనా నూతన్

నవతెలంగాణ-బంజారాహిల్స్

రోగులకు విశేష ప్రయోజనాలు అందించాలన్న ఉద్దేశంతో , అమీర్‌పేట్‌లోని జోయి హాస్పిటల్స్‌లో ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఓపీడీ కార్డును జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మినిస్ట్రేషన్) జే పరిమళ హనా నూతన్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రోగులకు విస్తృత ప్రయోజనాలు అందించే ఈ కార్డు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.

ఈ సందర్భంగా జోయి హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ సంజయ్ తపాడియా మాట్లాడుతూ.. ఈ ఫ్యామిలీ ఓపీడీ కార్డ్ కేవలం రూ.500తో ఆరు ఔట్ పేషెంట్ డాక్టర్ కన్సల్టేషన్స్ అందజేస్తుందన్నారు. ఈ ఆరు ఫిజికల్ కన్సల్టేషన్లు అమీర్‌పేటలోని జోయి హాస్పిటల్స్‌లో ఇంటర్నల్ మెడిసిన్,గైనకాలజీ, అబ్‌స్టెట్రిక్స్, పీడియాట్రిక్స్, జనరల్ సర్జరీ,ఆర్థోపెడిక్స్, ఫిజియోథెరపీలో ఒక వ్యక్తి లేదా ఆరుగురు సభ్యులతో కూడిన ఫ్యామిలీ పొందవచ్చన్నారు. ఈ కార్డ్ అమీర్‌పేట ఆస్పత్రిలో కొనుగోలు తేదీ నుంచి 120 రోజుల వరకు చెల్లుబాటు అవుతుందన్నారు. జోయి హాస్పిటల్స్ సోమాజిగూడ, అమీర్‌పేట్, అత్తాపూర్‌లో అత్యాధునిక ఆస్పత్రులను కలిగి ఉందని చెప్పారు. అనారోగ్యం చేస్తే సొంతంగా ఔషధాలను వాడుతున్నారని.. దీనివల్ల వ్యాధి తీవ్రత పెరిగే అవకాశం ఉందన్నారు. ఆదిలోనే రోగ నిర్ధారణ చేయగలిగితే వ్యాధిని అరికట్టగలమనీ ఈ అవరోధాన్ని అధిగమించడానికి నామమాత్రపు రుసుముతో ఫ్యామిలీ ఓపీడీ కార్డ్‌ను ప్రవేశపెట్టామన్నారు.

అనంతరం సీఎంవో ప్రియదర్శి సహగల్ మాట్లాడుతూ.. జోయ్ హాస్పిటల్స్‌లో రోగుల శ్రేయస్సుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఫ్యామిలీ ఓపీడీ కార్డ్ ద్వారా కన్సల్టేషన్ ఖర్చుకు ఇబ్బంది పడకుండా అత్యుత్తమ నిపుణులతో యాక్సెస్‌ను పొందవచ్చన్నారు. తరచూ డాక్టర్ కన్సల్టేషన్ అవసరమయ్యే వ్యక్తులకు, కుటుంబాలకు ఇది ఒక వరమని చెప్పొచ్చన్నారు. మధుమేహం, హైపర్‌టెన్షన్ తదితర వ్యాధులతో బాధపడే వారికి, క్రమం తప్పకుండా వైద్యుల వద్దకు వచ్చే వారికి ఈ కార్డు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు.

సెట్విన్ శిక్షణతో ఎన్నో ఉపాధి అవకాశాలు

- సెట్విన్ ఇన్‌చార్జి వనజ



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సెట్విన్ సెంటర్‌లో వివిధ వృత్తి విద్యా, నైపుణ్య కోర్సులలో శిక్షణ పొందిన విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలను సెట్విన్ ఇన్‌చార్జి వనజ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సెట్విన్ శిక్షణ కేంద్రంలో కంప్యూటర్, బ్యూటిషియన్, ఫ్యాషన్ డిసైనింగ్, ఏసీ, ఫ్రిడ్జ్, మొబైల్ రిపేరింగ్, మగ్గం వర్క్స్, జ్యూట్, పేపర్ బ్యాగ్ మొదలైన కోర్సులలో శిక్షణ పొందిన 250 మంది విద్యార్థిని, విద్యార్థులు ఈ సెంటర్ లో పరీక్షలు రాస్తున్నారని వనజ తెలిపారు. ఈ పరీక్ష మూడు రోజుల పాటు జరుగుతుందన్నారు.సెంటర్‌లో విద్యార్థులకు అవసమైన మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థుకు సర్టిఫికేట్ అందజేస్తామని పేర్కొ న్నారు. వచ్చే వారం నుంచి కొత్త బ్యాచ్‌లకు శిక్షణా తరగ తులు ప్రారంభిస్తామని తెలిపారు. నగరంలోని నిరు ద్యోగ యువతీయువకులు, మహిళలు ఆసక్తి కలిగిన వారు వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ పొందాలని సూచించారు.

యువతి అదృశ్యం..పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు



నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రేమలో పడి ఓ యువతి ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన జవహార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..యాప్రాల్‌కు చెందిన స్వప్న తన భర్త సురేష్ కుమార్, ముగ్గురు కూతుర్లతో యాప్రాల్‌లో ఉంటుంది. గత 6 నెలల నుంచి రెండో కుమార్తె ఎస్తేర్‌రాణి (18) ఇంటర్ మొదటి సంవత్సరం ఒమేగా కళాశాలలో చదువుతున్నది. స్వప్న బుధవారం సాయంత్రం చర్చికి వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంట్లో ఎస్తేర్ రాణి కనిపించడం లేదు. ఎస్తేర్ రాణి కోసం బంధువుల ఇంట్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. యాప్రాల్‌కు చెందిన వినోద్‌తో ప్రేమలో ఉన్నట్టు అనుమానం ఉన్నదని, వినోద్ కూడా వారి ఇంట్లో లేరని తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మేడ్చల్ కమిషనర్‌కు వీడ్కోలు పలికిన కౌడే మహేష్





నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించి బదిలీపై పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్‌గా వెళ్తున్న టీఎస్‌పీఎస్ త్రిలేశ్వర్‌రావును బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్ కౌడే మహేష్ శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు. అనంతరం భువనగిరి మున్సిపల్ నుంచి బదిలీపై మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నాగిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

ఫిబ్రవరి 16 జరిగే సమ్మెను సక్సెస్ చేయాలి



నవతెలంగాణ-ఉప్పల్

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్త చేపట్టే సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంధును జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం ఉప్పల్ పారిశ్రామిక వాడలో సీఐటీయూ, బీఆర్టీయూ, ఏఐటీయూసీ, ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల పక్షం నాయకులు వెంకన్న, ఆంజనేయులు, తిప్పని సంపత్, మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను, రైతు చట్టాలను తెచ్చి కార్మికుల, రైతుల నడ్డి విరిసిందన్నారు. మోడీ ప్రభుత్వానికి ఘోరీ కట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె.వెంకన్న, వెంకటేష్, ఆంజనేయులు, వెంకట్రావు, ఏఐటీయూసీ నాయకులు పరమేష్, బీఆర్టీయూ నాయకులు బూరుగు మారుతీరావు, తిప్పని సంపత్ కుమార్, సయ్యద్ అలీ, ఐద్వా మహిళా సంఘం మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం. వినోద, సీపీఐ(ఎం) ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి ఏ శ్రీనివాస్, డీవైఎఫ్ఐ ఉప్పల్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్‌లో బీఆర్ఎస్ ఖాళీ అవుతోంది. కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరుతున్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, కాంగ్రెస్ ఉప్పల్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ,జంగయ్య యాదవ్, అంజిరెడ్డి, సీతారాంరెడ్డి, సింగిరెడ్డి వెంకట్‌రెడ్డిల సమక్షంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో మాజీ వార్డు సభ్యులు మచ్చ శ్రీకాంత్‌గౌడ్, మైనారిటీ ప్రెసిడెంట్ ఎండీ.అలీ, బీసీసెల్ ఆర్గనైజర్ ప్రదీప్, ఎస్సీసెల్ నాయకులు సోమనాథ్, జాయింట్ సెక్రటరీ మధుకుమార్, బీఆర్ఎస్ కార్యకర్తలు గజేందర్‌రావు, నరేందర్, నర్సింహ, శ్రీకాంత్ చారి, మహేష్, అనిత, శిరీష, సౌజన్య, వసంత, రూప, అంజమ్మ, మధు, సుగుణ, శబీర్, శంకర్, మూర్తి, యాసిన్, రషీద్, కిరణ్, రాజు, భగత్, పద్మ, భిక్షపతి, హరీష్, చంద్రయ్య, రెహమాన్, ముర్తుజా, మరో 150 మంది ఉన్నారు.

డ్రయినేజీ సమస్య పరిష్కారానికి కృషి : కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ పరిధిలోని బాబా నగర్, హనుమాన్ నగర్ బార్డర్‌లో భూగర్భ డ్రయినేజీ సమస్య పరిష్కారానికి నాచారం కార్పొరేటర్ శాంతి బకెట్ క్లీనింగ్‌ను ఏర్పాటు చేశారు. కొన్నేండ్ల క్రితం వేసిన డ్రయినేజీ పైప్ లైన్లు పూర్తిగా పూడిక నిండడంతో మురుగునీరు రోడ్డు నిలిచింది. అక్కడ తొందర్లోనే మ్యాన్ హెూల్ ఏర్పాటు చేసి పూడిక తొలగించి సమస్య పరిష్కరిస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేఖర్, బాలమణి సుజాత నాయక్, కామేశ్వరి, సుజాత, సంతోష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఏఎస్‌రావు అవార్డ్స్ కౌన్సిల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షా ఫలితాలు విడుదల



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 9,10వ తరగతుల విద్యార్థులకు డాక్టర్ ఏఎస్‌రావు అవార్డ్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జనవరి 28న నిర్వహించిన సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షా ఫలితాలను సంస్థ కార్యాలయంలో కౌన్సిల్ కన్వీనర్ డా. జీఎస్‌వీఆర్‌కే చౌదరి, అధ్యక్షులు ప్రొఫెసర్ సి. నాగేశ్వరరావు, కార్యదర్శి కె.రామరాజు ఇతర కార్యవర్గ సభ్యులతో కలిసి బధవారం విడుదల చేశారు. ఈ పరీక్షలకు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 155 విద్యార్థులు అర్హత సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకర్ల వివరాలను ఆయన వెల్లడించారు. 9వ తరగతిలో ప్రథమ ర్యాంక్ ఖమ్మం జిల్లాకు చెందిన రెబ్బా ఆదిత్య రమేష్, ద్వితీయ ర్యాంక్ ఖమ్మం జిల్లాకు చెందిన మూడుముంతల విజయ్, తృతీయ ర్యాంక్ రాజమండ్రికి చెందిన ఐ. కశ్యప్ వంశీలు సాధించారు. 10వ తరగతిలో ప్రథమ ర్యాంక్ సూర్యాపేటకు చెందిన షేక్ నెహా, ద్వితీయ ర్యాంక్ రాజమండ్రికి చెందిన ఏ. లోహిత్ కుమార్, తృతీయ ర్యాంక్ ఖమ్మంకు చెందిన కుదురుమల్ల ధాత్రిజ నిలిచారు. ఇవి కాకుండా 9వ తరగతిలో 35 ర్యాంకర్లను, 10వ తరగతి లో 31 ర్యాంకర్లను ప్రకటించారు. ఈ విద్యార్థులకు మార్చి10వ తేదీన నగదు పురస్కారం అందజేయనున్నట్లు సంస్థ అధ్యక్షులు ప్రొఫెసర్ సి. నాగేశ్వర రావు తెలిపారు. ప్రథమ బహుమతికి రూ.25వేలు, ద్వితీయ బహుమతికి రూ.15 వేలు, తృతీయ బహుమతికి రూ.10వేలు అందజేయనున్నామని సంస్థ కార్యదర్శి రామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఉపాధ్యక్షులు లక్ష్మణరాజు, సంయుక్త కార్యదర్శులు సి.చంద్రశేఖరం, కోశాధికారి డా. ఎంపీఎస్ మహేంద్ర, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



ఉప్పల్ నియోజక వర్గంలో పలు వివాహ వేడుకలకు చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ,కాప్రా

మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపుతాం

- శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు
- మహిళా సంరక్షణ, సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం
- సీపీ తరుణ్ జోషి ఐపీఎస్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపుతామని నూతన కమిషనర్‌గా నియమితులైన తరుణ్ జోషి ఐపీఎస్ అన్నారు. బుధవారం ఆయన నేరేడ్‌మెట్‌లోని రాచకొండ సీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాచకొండ పరిధిలో పని చేస్తున్న డీసీపీ, ఏసీపీ ఇతర అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. రాచకొండ పరిధిలో ట్రాఫిక్ సమస్యలు రాకుండా, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరితగతిన నేర నిరూపణకు కృషి చేస్తామని చెప్పారు. సివిల్, ఏఆర్, బెటాలియన్, ట్రాఫిక్ తదితర అన్ని విభాగాలు సమన్వ యంతో పని చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. డ్రగ్స్ సరఫరా, వినియోగంపై ఉక్కుపాదం మోపుతామని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. రాచకొండ పరిధిలోని అన్ని ప్రాంతాల మీద తనకు సంపూర్ణ అవగాహన ఉందన్నారు. మూడు కమిషనరేట్లతో సమన్వయంతో కలిసి పనిచేస్తామని, ప్రజలకు ఎల్లవేళలా సేవలందిస్తామని చెప్పారు. నేరాలను అరికట్టడంలో అందరితో కలిసికట్టుగా పనిచేస్తామని, పోలీస్ సిబ్బంది సంక్షేమంపై కూడా దృష్టి సారిస్తామని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి నేరాలను అదుపు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్, డీసీపీ మల్కాజిగిరి పద్మజ ఐపీఎస్, డీసీపీ ఎల్బీ నగర్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, డీసీపీ ఎస్బీ కరుణాకర్, డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ ఎస్ఓటీ మురళీధర్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ విధానలకు నిరసనగా రేపు దేశవ్యాప్త సమ్మె

నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్ర బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్ ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల ఇంటింటికీ వెళ్ళి క్యాంపెయిన్ చేయాలని నిర్ణయించాయి. ఈ మేరకు జాయింట్ ప్లాట్ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, హెచ్ఎంఎస్, ఐఎఫ్టియులు, బీఆర్టిఈయూ, టీఎన్టీయూసీ, ఏఐటీయూసీ ఉద్యోగ సంఘాల ఆలిండియా ఫెడరేషన్లు, స్కీమ్ వర్కర్ల ఫెడరేషన్లు, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కెఎం) పిలుపు మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా రేపు కార్మిక సమ్మె - గ్రామీణ భారత్ బంద్ చేపట్టనున్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

జి.సునీత, శోభారాణి,
తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు





అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపు వంటి సమస్యలను కేంద్రం పరిష్కరించలేదు. డీసీడీఎస్‌కు బడ్జెట్‌ను తగ్గించి నిర్వీర్యం చేస్తున్నది. ఈ సమ్మెలో జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు అందరూ పాల్గొనాలి.

ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

హేమలత, రేవతి కల్యాణి,
తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ





ఆశావర్కర్ల సమస్యలు పరిష్కారం కాలేదు. పనిని బట్టి పారితోషికాల పద్ధతిని రద్దు చేయాలి. కనీస వేతనం, పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలి. ఆశాలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలి. ఆశాల పనిభారం తగ్గించాలి. పారితోషికాలు చెల్లించే టప్పుడు షరతులు పెట్టడం సరికాదు. మాకు రూ.3వేలు సరిపోవడం లేదు. ఎన్‌హెచ్‌ఎం స్కీం కు బడ్జెట్‌ను తగ్గించి నిర్వీర్యం చేస్తున్నారు. ఎన్‌హె చ్‌ఎం స్కీం, ఆశాలపైకేంద్రం విధానాలు సరికాదు.

కేంద్రం వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ సమ్మె

ఎస్.శ్రీనివాస్, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ)



కేంద్రం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ కార్యక్రమం చేపడుతున్నాం. గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ పెంచాలి. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి. పారిశుధ్య పనుల ప్రయివేటీకరణ నిలిపేయాలి. కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలి.

సమస్యలు పరిష్కారం కావడం లేదు

అశోక్, చంద్రశేఖర్,
సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ





రైతాంగ, కార్మికవర్గ సమస్యలు పరిష్కారం కావడం లేదు. ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కేంద్రం ప్రయివేటు పరం చేస్తున్నది. కేంద్రం విధానాలు ఉద్యోగుల భద్రతతోపాటు దేశ ఆర్థిక స్వావలంభనకే ముప్పు తెస్తున్నాయి. దేశంలో ఉద్యోగ కల్పన పడిపోయింది. నిరుద్యోగం 50శాతం గరిష్ట స్థాయికి పడిపోయింది. శ్రామికుల నిజ వేతనాలు 20శాతం తగ్గిపోయాయి. పేదల పట్ల కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.

ఘనంగా ఉమర్‌ఖాన్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థల అధినేత లైన్ పటాన్ ఉమర్‌ఖాన్ 66వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం హెలెన్ కెల్లర్స్ కళాశాల, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం నడుమ ఆయన కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమానికి దాదాపుగా 1000 మంది బధిర విద్యార్థులు, వారి ఉపాధ్యాయులు, సంస్థ శ్రేయోభిలాషులు, నాగేశ్వరరావు, చంద్రశేఖర్ రెడ్డి, పాపిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ముగం, వైస్ ప్రిన్సిపాల్ అంజయ్య, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మధు కుమార్, బధుశ్ల పాఠశాల ప్రిన్సిపాల్ సాజిదా ఖాన్ పాల్గొన్నారు. అంతకు ముందు హెలెన్ కెల్లర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ తులసి లక్ష్మీ మాట్లాడుతూ.. హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థల అధినేత లైన్ పటాన్ ఉమర్ ఖాన్ పాఠశాలకి అభివృద్ధికి తన ఉద్యోగాన్ని వదిలి డిగ్రీ కాలేజ్‌ను స్థాపించి ఎంతో మందిని ప్రయోజకులు చేశారని తెలిపారు. ఇంకా ముందు ఈ కళాశాలను యూనివర్శిటీ స్థాయికి తీసుకుని వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపా ధ్యాయులు ఉమర్ ఖాన్‌ను సన్మానించారు.

ప్రయివేట్ డిగ్రీ కళాశాలల ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా రాపర్తి సురేష్ గౌడ్



నవతెలంగాణ-ఉప్పల్

ప్రయివేట్ డిగ్రీ కళాశాల ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాపర్తి సురేష్ గౌడ్ ఎన్నికైన్నారు. బుధవారం కొత్తపేటలోని శివాని ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ప్రయివేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం నూతన కార్యవర్గం సభ్యులను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా భాస్కర్ నాయక్, కోశాధికారిగా రమేష్ బాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి రామారావు, పూర్వ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో నూతన అధ్యక్షుడు రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రయివేటు డిగ్రీ కళాశాలలపై ప్రభుత్వం చిన్నచూపు చూడొద్దని పేర్కొన్నారు. తక్షణమే ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆఫ్లైన్ క్యాంపస్ ఆపివేయాలని, బీబీఏ, బీసీఏ, బీఎం ఎస్ కోర్సులకు సంబంధించి ఏఐసీటీ నుంచి మినహాయించాలని తీర్మానించారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్, శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన మస్కికర్ శ్రీనివాసమూర్తి (63) గత నెల 28వ తేదీన నిజామాబాద్‌కు వెళుతున్నానని చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. కొంతకాలంగా అతని మతిస్థిమితం సరిగా లేదు. గతంలో ఇంటిలో నుంచి ఇలాగే వెళ్లి 10 రోజుల తర్వాత తిరిగి వచ్చాడు. ఈసారి అలాగే వస్తాడని చూసి ఎంతకూ రాకపోవడంతో ఆయన భార్య బుధవారం జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


దినకరన్ నగర్, తారకరామానగర్ బస్తీల పేదలకు న్యాయం చేస్తా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని దినకరన్ నగర్, తారక రామా నగర్ బస్తీల ప్రజలకు రైల్వే అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం బస్తీవాసులతో వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ బస్తీలలో గత 30 ఏండ్లుగా నివాసం ఉంటున్న వారికి ఇక్కడి నుంచి వెళ్లాని రైల్వే శాఖ నోటీసు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈ నెల ఏడో తేదీన రైల్వే అధికారి ఏడీఆర్ఎం గోపాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఎన్నో ఏండ్లుగా స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం ధ్రువీకరణ పత్రాలు అందజేసినప్పటికీ, రైల్వే అధికా రులు నోటీసులు ఇవ్వడం సరైనది కాదని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అనారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, రావుల అంజయ్య, సురేష్, ఫరీద్, శ్రీకాంత్, అమీర్ పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం



నవతెలంగాణ-కీసర

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని నాగారం మున్సిపల్ ఛైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నెం.16 చండిశ్వరీ నగర్‌లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.4.50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బాదన పురం శ్రీనివాస్,తదితరులున్నారు.

ఆల్వాల్‌లో లయోలా అకాడమీలో నేగోటిం 2 కే 24



నవతెలంగాణ-అల్వాల్

పట్టణంలోని లయోలా అకాడమీ డిగ్రీ, పీజీ కళాశాలలోని ఇనిగో హాల్‌లో బుధవారం జరిగిన ఇనాగ్రల్ సెర్మోని ఆఫ్ నేగోటిం 2 కే 24 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఏ విషయానికి అధైర్య పడకుండా ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో లయోలా అకాడమీ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జోజిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జోసెఫ్ కుమార్, ప్రొఫెసర్ డాక్టర్ లింబాద్రి, డీన్ డాక్టర్ రాచేల్ శాలిని, మేరీ ప్యాట్రిసియ, బీఆర్ఎస్ నాయకులు ఢిల్లీ పరమేష్ , అరుణ్ తేజ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ కమిషనర్‌గా తేజ్ మోహన్ రెడ్డి



నవతెలంగాణ-జవహర్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన మున్సిపల్ కమిషనర్ల బదిలీలో భాగంగా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరే షన్ నూతన కమిషనర్‌గా ఎల్. తేజ్ మోహన్ రెడ్డి పదవీ బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న రామలింగం బదిలీ కాగా ఆయన స్థానంలో నూతన కమిషనర్‌గా వచ్చారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

బోడుప్పల్ కమిషనర్‌గా జి.రామలింగం



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా జి.రామలింగం బాధ్యతలు బుధవారం స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన వేణుగోపాల్‌రెడ్డి జీహెచ్ఎంసీకి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తానన్నారు. నూతన కమిషనర్‌కు కార్పొరేషన్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

తూంకుంట కమిషనర్‌గా ఆర్.వెంకట గోపాల్



నవతెలంగాణ-శామీర్‌పేట

తూంకుంట పురపాలక సంఘ నూతన కమిషనర్‌గా ఆర్.వెంకట గోపాల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నర్సాపూర్ మున్సిపాలిటీ కమిషనర్‌గా సేవలందించి బదిలీపై తూంకుంట కమిషనర్‌గా వచ్చారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రవణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


శామీర్‌పేట ఎంపీడీవోగా మమతబాయి



నవతెలంగాణ-శామీర్‌పేట

శామీర్‌పేట్ ఎంపీడీవోగా మమతాబాయి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందిస్తానన్నారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండల ఎంపీడీవోగా సేవలందించిన మమతాబాయి శామీర్‌పేటకు బదిలీపై వచ్చారు. శామీర్‌పేట ఎంపీడీవోగా సేవలందించిన వాణీ గరుదాస్ రంగారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఎంపీపీ దాసరి ఎల్లూభాయిబాబు, జెడ్పీటీసీ అనితలాలి నూతన ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ అఫ్జల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పూల్వామా అమర జవాన్లకు నివాళి



నవతెలంగాణ-కాప్రా

పూల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీరజవాన్లకు కుషాయిగూడ భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్, మల్కాజిగిరి అర్బన్ యువమోర్చా అధ్యక్షులు చల్లా ప్రభాకర్, భజరంగ్‌దళ్ మహంకాళి విభాగం కన్వీనర్ సుమంత్, కుషాయిగూడ కన్వీనర్ సాకేత్ అరుణ, కుషాయిగూడ కన్వీనర్ రాగిరి సాకేత్ గౌడ్, సాయిప్రణీత్, వేణు అభియాదవ్, కార్తీక్ తదితరులున్నారు.

బాలానగర్‌లో మానసిక రోగి అదృశ్యం



నవతెలంగాణ-బాలానగర్

మతిస్థిమితం సరిగా లేని వ్యక్తి అదృశ్యమైన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ సీఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడలో తన నివాసంలో ఉన్న అంబాజీ మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కాగా అతని కుమారుడు తన తండ్రి ఈనెల ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు అని తెలిపాడు. పరిసర ప్రాంతాలలో తెలిసిన వారిని, స్నేహితులను విచారించినా ఎలాంటి సమాచారం తెలియలేదు. ఈమేరకు కుమారుడు బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజలు సహకరిస్తేనే సమస్యలు పరిష్కారం

- గాజుల రామారం ఉపకమిషనర్ మల్లయ్య



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామారం సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్‌లోని ప్రజలు సహకరిస్తేనే సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతాయని ఉప కమిషనర్ మల్లయ్య తెలిపారు. ఈ మేరకు బుధవారం గాజులరామారం డివిజన్ పరిధి లెనిన్ నగర్, శ్రీరామ్ నగర్, ఎన్టీఆర్ నగర్, తదితర ప్రాంతాల్లో ఆయా బస్తీ వాసులతోతో కలిసి పర్యటించారు. ముఖ్యంగా ఆయా ప్రాంతాల్లో డ్రయినేజీ, సీసీ రోడ్డు, మంచినీటి సమస్యలు ఉన్నాయని ఉప కమిషనర్ దృష్టికి వారు తీసుకువచ్చారు. స్పందించిన డీసీ మాట్లాడుతూ పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, బోయిని వెంకటేష్, సిహెచ్. ప్రసాద్, శ్రీనివాసరావు, మాజీ వార్డు సభ్యులు నవీన్ రెడ్డి, బాల్ రెడ్డి, చారి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా నిర్మాణ వ్యర్థాలు

- డంపింగ్ యార్డుగా మారుతున్న వైనం
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు



నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా నుంచి సనత్ నగర్ రైల్వే స్టేషన్, జింకలవాడ, భరత్ నగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారి పక్కన కొందరు వ్యక్తులు అర్ధరాత్రి వేళల్లో టిప్పర్, ట్రాక్టర్ల ద్వారా నిర్మాణ వ్యర్థాలను డంపింగ్ చేస్తున్నారని తెలుస్తోంది. గత కొంత కాలంగా రహదారుల పక్కన డంపింగ్ చేయడంతో వాహన దారులు, స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజా సంక్షేమం కోసం మెరుగైన రహదారులు నిర్మిస్తుంటే కొందరు వ్యక్తులు వాటిని డంపింగ్ యార్డులా వాడు కుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. అర్ధరాత్రి చుట్టుపక్కల ప్రాంతాలనుంచి వ్యర్థాలను తీసుకువచ్చి రోడ్లకిరువైపులా వ్యర్థాల కుప్పలను వేస్తుండగా, కొన్నిసార్లు దర్జాగా ట్రాక్టర్లు టిప్పర్లలో తీసుకువచ్చి పనికానిచ్చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. దీన్ని అడ్డుకోవాల్సిన శాఖల అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఎవరూ పట్టించుకోవడంలేదని వ్యర్థాలను తరలించేవారు మరింత దర్జాగా తీసుకువచ్చి ఇక్కడ పోసి వెళు తున్నారని స్థానికులు అంటున్నారు. 47 ఎకరాల స్థలంలోని కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ పరిధిలోని స్థలం ప్రభుత్వం ఇచ్చిన లీజు పూర్తి కావడంతో పురాతనమైన పరిశ్రమ భవనాలను కూల్చివేసి కొందరు నిర్మాణ వ్యర్థాలను జన సంచారం లేని అర్ధరాత్రి వేళల్లో వాటిని రోడ్ల పక్కన డంపింగ్ చేసుకున్నట్టు వారు చెబుతున్నారు. అంతేకాకుండా పరిసర ప్రాంతాలలో ఇండ్ల యాజమానులు, భవన నిర్మాణదారులు చిన్నచిన్న ఇండ్లను కూల్చివేసి బహుళ అంతస్తులను నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో వెలువడిన భవన నిర్మాణ వ్యర్థాలను అక్కడే పడేస్తున్నారని తెలుస్తోంది. నిర్మాణ వ్యర్థాలను నివాస ప్రాంతాలకు దూరంగా తరలించాల్సి ఉన్నా తరలింపు ఖర్చులు మిగుల్చుకునేందుకు ఇలా రహదారుల పక్కన నింపేస్తున్నారుని తెలిసింది. ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు నిర్మాణ పనులతో ఇబ్బందులు

- ఫతేనగర్ డివిజన్‌లో పైపు లైన్ రోడ్డు నిర్మాణ పనుల్లో రక్షణ చర్యలు శూన్యం
- నెలలుగా ఇబ్బందులు పడుతున్న స్థానికులు



నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పైపు లైన్ రోడ్డులో పైప్‌లైన్, రోడ్డు పనులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అభివృద్ధి పనుల పేరుతో ఇష్టానుసారంగా రోడ్లను తవ్వుతు న్నారని.. కాంట్రాక్టర్లు తీసుకోవాల్సి జాగ్రత్తలు తీసుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధి లోని పైపు లైన్ రోడ్డులో చేపడుతున్న రోడ్ల పనులో ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా రోడ్లపై ఇతరత్రా పనులు చేసుకోకుండా భారీ గుంతలను తవ్వుతున్నారని, దీంతో ఇరుకుగా ఉన్న పైపులైన్ రోడ్డులో మరింత అప్రమత్తంగా ఉండాల్సి వస్తోం దని వారు చెబుతున్నారు. ఈ విషయంలో కాంట్రాక్టర్ ఇష్టాను సారంగా పనులు చేస్తు న్నాడని స్థానిక ప్రజలు అంటున్నారు. ఫతేనగర్ పారిశ్రామిక ప్రాంతంలో నిత్యం రద్దీగా ఉండడమే కాకుం డా పాఠశాల విద్యార్థులు అధికంగా రాకపోకలు సాగించే రహదారి కావడంతో పనులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ఫతేనగర్ డివిజన్ పరిధిలో పైప్ లైన్ రోడ్డు నుంచి శోభన కాలనీ నాలా వరకు చేపట్టిన వరదనీటి కాలువ నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఏది ఏమైనప్పటికీ రక్షణ ఏర్పాట్లు చేయకుండా పనులు చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫతేనగర్ డివి జన్ సైడ్ లైన్ రోడ్డులో వరద నీటి ముంపు సమస్య నివారణకు బేకరీ నుంచి ఫతేనగర్ పైప్ లైన్ రోడ్డులోని శోభనకాలనీ నాలా కల్వర్టు వైపు తవ్వకాలను శోభనకాలనీ నాలా కల్వర్టు వరకు వరద నీటి డ్రైనేజ్ నిర్మాణానికి ఏడాది క్రితం ఆమోదం లభించిందని, శంఖుస్థాపన జరిగి కూడా ఆరేడు నెలలు గడిచినా పనులు చేపట్టాల్సి కాంట్రాక్టర్ నాలా కల్వర్టు వద్ద ఇరువైపుల వేసిన భారీ పైపులు ఏమయ్యాయని పలువురు నాయకులు ప్రశ్నిస్తున్నారు. గత నాలుగు నెలలగా ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని వారు చెబుతున్నారు. ఈ విషయం ప్రజల దృష్టికి రావడంతో కాంట్రాక్టర్ తొలగించిన పైపు లైన్ పనులను ప్రారంభించారు. కాగా రోడ్లను తవ్వి పైపులు వేశారని, మధ్య మధ్యలో మ్యాన్ హోల్స్ నిర్మించాల్సిన చోట్ల గుంతలు వదిలేశారని, ఆయా ప్రాంతాల్లో చుట్టూ బారికేడ్లను ఏర్పాటు చేయాలని, పాఠశాల విద్యార్థులు ప్రమాద కరంగా రాకపోకలు సాగిస్తున్నారని, అదేవిధంగా మరో పక్క పాదచారులు సాగించే విధంగా ఏర్పాట్లు చేయాలని, ఇప్పటికైనా ప్రమాదకరం ఉన్న ప్రాంతాల వద్ద రక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పనులను త్వరితగతిన పూర్తి చేస్తాం

మూసాపేట్ సర్కిల్ పరిధిలోని డివిజన్ పరిధిలో జరుగుతున్న పైప్లైన్ రోడ్డు వరద కాలువ నిర్మాణ పనులు పనుల్లో కొంత జాప్యం జరిగినది వాస్తవం. కాగా పనుల నిర్వహణలో కాంట్రాక్టర్ తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల స్థానికులకు రాకపోకల సమయంలో కొంతమేర ఇబ్బందులు ఏర్పడ్డాయి. పనుల నిర్వహణ పనులను నాలుగైదు రోజులలో ప్రజలను ఇబ్బందులు లేకుండా త్వరితగతిన పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు.

(మూసాపేట్ సర్కిల్ ఏఈ పవన్)

పనులు త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

గత కొన్ని నెలలుగా ప్రజలకు, వ్యాపారాలను ఇబ్బందులుకు గురిచేస్తూ కంకర, ఇసుక కుప్పలతో వివిధ ప్రాంతాల వారు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. అంతేకా కుండా నిర్మాణ వ్యర్థాలను అక్కడే వదిలేస్తున్నారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి.

- ఎర్రవల్లి అశోక్ చారి (వాల్మీకి నగర్, ఫతేనగర్)

ఇచ్చిన ఆదేశాలను పాటించండి



- రాష్ట్ర సచివాలయంలో సీపీఐ వినతి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట

ప్రజలను మోసం చేస్తున్నారని వెంటనే ఇచ్చిన ఆదేశాలను పాటించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్, నాయకులు ప్రభాకర్‌లు అధికారినికోరారు. మేడ్చల్ జిల్లా గాజులరామరం డివిజన్ సర్వే నెంబర్ 326,329, 307,342లలో అక్రమంగా నిర్మించబడిన 2500 గృహాలను కూల్చివేయ్యాలని మీరు గత సంవత్సరం మే నెల 13 వ తేదీన జారీచేసిన ఆదేశాలను ఇప్పటివరకు అమలు చేయకుండా మరిన్ని అక్రమ నిర్మాణాలు ఏర్పడుతున్నాయని కావున వెంటనే అక్రమ కట్టడాలను కూల్చివేయ్యాల్సిందిగా వారు తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ సెక్రెటరీ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ స్వయంగా ప్రభుత్వ భూమిని దళారులు పేద ప్రజల నుంచి రూ. 10-15 లక్షలు వసూలు చేసి ప్రజలను మోసం చేస్తున్నారని, దీని పై సీపీఐ అనేక పోరాటాలు చేసి, పత్రికలలో వార్తలు వస్తే నాడు అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చి 2500 అక్రమ నిర్మాణాలను గుర్తించి వెంటనే కూల్చివేయ్యాల్సిందిగా మునిసిపల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు. కానీ కలెక్టర్, ఆర్డిఓ, ఎంఆర్ ఓలు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇంకా వేలాదిగా కొత్త నిర్మాణాలు వెలిసాయన్నారు.

దామోదర సంజీవయ్య జయంతి వేడుకలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు ఆధ్వర్యంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 103వ జయంతిని మూసాపేట్ గూడ్సెడ్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర దళిత నాయకులు కర్క పెంటయ్య విచ్చేసి, అయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంజీవయ్య అత్యంత పేదకుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలను ఎదుర్కొని అంచెలంచలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2వ ముఖ్య మంత్రిగా మొదటి దళిత ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి నిస్వార్థంగా సేవలందించారు. పేదరిక ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోయారు. మాజీ ప్రధానులు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ మన్ననలను సంజీవయ్య పొందారు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శారదారెడ్డి, అంబేద్కర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్కడాకయ్య, కర్క రవీందర్, బీసీ నాయకులు భాశెట్టి నర్సింగరావు, జెల్ల రాము, అసోసియేషన్ ప్రధానకార్యదర్శి కర్కనిఖిల్, శ్రీనివాస్, కర్క చిన్నసాయి, బాషా పాల్గొన్నారు.

జగద్గిరిగుట్టలో శ్రీవారి కళ్యాణోత్సవం



- పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు
- శ్రీవారికి ఒకటిన్నర కిలోల వెండి విరాళంగా అందజేసిన కార్పొరేటర్ జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి జగద్గిరిగుట్ట కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి శ్రీవారి (దేవాదాయ,ధర్మాదాయ శాఖ) ఆలయ 53వ బ్రహ్మోత్సవాలు (జాతర) బుధవారం ప్రధానార్చకులు మాడభూషిని రామాచార్యులు ఆధ్వర్యం లో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తుల రాకతో దేవాలయం కిటకిటలాడింది. శ్రీవారి బ్రహ్మోత్స వాల సందర్భంగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ కుటుంబ సమేతంగా పాల్గొని అలివేలు మంగమ్మ, పద్మావతి అమ్మవార్ల అలంకరణకు 1.50 కిలోల వెండిని ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణమాచార్యులుకు విరాళంగా అందజేశారు. కార్పొరేటర్ జగన్ దంపతులు, ఆలయ చైర్మెన్ ఏ. వేణుగోపాల్ దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యుల దంపతులు, కళ్యాణోత్సవంలో పాల్గొని జరిపించారు. గోవిందా.. గోవిందా.. నామస్మరణతో పరిసర ప్రాంతాలు మారు మ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు తగిన ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జగద్గిరిగుట్ట పోలీసులు చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తునిఘా నేత్రాలను ఏర్పాటు చేశారు. జగద్గిరిగుట్ట ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం,ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక వీరశైవ లింగాయత్ సమాజం సంఘం సభ్యుల నేతృత్వంలో మంచినీటి ప్యాకెట్లను సరఫరా చేశారు. ధర్మకర్తల మండల సభ్యులు రేగురి ప్రవీణ్ గుప్తా, పి.సమ్మయ్య యాదవ్, జి.పాపిరెడ్డి, బండ అనిత మహేందర్‌తో పాటు బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్, బండి సత్యనారాయణ, లక్ష్మీ, మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పార్శీ ప్రకాష్ గుప్తా, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు రేపన్ గిరిబాబు పాల్గొన్నారు. సాయంత్రం జగద్గిరిగుట్ట పురవీధుల్లో శ్రీవారి ఊరేగింపు కొనసాగింది.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132 జీడిమెట్ల డివిజన్ పరిధి గోదావరి హెూమ్స్‌లో అల్లడి హరీష్ నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాపీ కిడ్జూస్ థ ప్రి స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి స్కూల్‌ను బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మాధవ రెడ్డి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, శ్రీకాంత్ రెడ్డి, నాగదీప్ గౌడ్, మనోజ్, అభిద్, మణికంఠ, శ్రవణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కాలనీలో మౌలిక వసతులకు కృషి



- కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాలనీలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించేలా కృషి చేస్తానని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు అన్నారు. బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీ టెంపుల్ బస్ స్టాప్, వాటర్ ట్యాంక్ వద్ద రూ.12.50 లక్షల వ్యయంతో పగిలిన, కుంగిపోయిన భూగర్భ డ్రయినేజీ పైపులైను పనులను కార్పొరేటర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో డివిజన్లోని అన్ని బస్తీలలో అధునాతన మౌలిక వసతులతో కూడుకున్న పనులను పూర్తి చేసుకోగలుగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు వైష్ణవి, శ్రీనివాస్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, మధు, సీనియర్ నాయకులు వార్డ్ మెంబర్ పవన్ కుమార్, రంగమోహన్, ధనలక్ష్మి, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

నల్లపోచమ్మ ఆలయంలో ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠ మహోత్సవం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

దైవ సేవకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం బేగంపేట్ డివిజన్ లో గల మాతాజీ నగర్ శ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో శ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవి పునర్ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గతంలో శ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయానికి తగిన సాయం చేయాలని మాతాజీ నాగర్ వాసులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ని కోరగా బుధవారం ఆయన ఆలయ అభివృద్ధికై స్వర్గీయ వడ్డపల్లి నర్సింగ్ రావు జ్ఞాపకార్థం గుడికి రూ. 7 లక్షల ఆర్థిక సాయం అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధిలో భాగమవ్వడం తన అదృష్టం అని అన్నారు. కాలనీ వాసులు దేవాల యాన్ని మరింత అభివృద్ధి పరచాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ అధ్యక్షులు గోవింద్, నరేష్, దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ పక్కన గల శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ల నవదశ (19వ) వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు సతీసమేతంగా పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ల దివ్య తిరుకళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- భారత రాజ్యాంగాన్ని లౌకిక తత్వాన్ని కాపాడాలి
- ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేయడాన్ని నిలిపివేయాలి
- సీఐటీయూ మేడ్చల్ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్



నవతెలంగాణ-దుండిగల్

బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో మరియు అలీప్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మె ప్రచారం విస్తతంగా సీఐటీయూ పారిశ్రామిక ప్రాంత కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మిక వర్గం అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. కార్మిక చట్టాల స్థానంలో కార్మికులను పెట్టుబడుదారులకు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్‌ను తెచ్చింది అన్నారు. కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందన్నారు సమ్మె హక్కును కాలరాస్తుందని ఆక్షేపించారు. పిఎఫ్ ఈ ఎస్ ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తుందన్నారు. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి దుర్మార్గంగా తీసుకొస్తున్నదన్నారు. కాంట్రాక్ట్ లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి కార్మికులను గురి చేస్తుందన్నారు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకి 26,000 నిర్ణయించేందుకు బీజేపీ ప్రభుత్వం అంగీకరించడం లేదన్నారు. భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకిక వాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజ్య స్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ బీజేపీ తన ఎజెండాను ముందుకు తీసుకెళ్తుంది అన్నారు. నిరుద్యోగం ధరల పెరుగుదల పేదరికం ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి నుండి మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేతత్వంలోని మతతత్వ శక్తులు ఇప్పుడు రామాలయ ప్రారంభోత్సవం అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ముందుకు తెచ్చి కార్మిక వర్గాన్ని ప్రజలను ఏమారుస్తున్నారన్నారు. ప్రజా పోరాటాలతో పాటు పార్లమెంట్లో వామపక్షాల కృషి వల్ల ఉపాధి హామీ పథకం వచ్చిందన్నారు. ఈ పథకాన్ని ఎత్తివేయాలని బీజేపీ ప్రభుత్వం కుట్రలు పొందుతుందన్నారు కూలీలకు జీవనాధారంగా ఉన్న ఈ పథకానికి బడ్జెట్ తగ్గించారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించేందుకు నిరాకరిస్తున్నారు ప్రతి వ్యక్తికి 200 రోజుల పని రోజువారి 600 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను 100శాతం వాటాలు తెగ నమ్ముతుందన్నారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేట్ పరం చేస్తుందన్నారు. సామాన్య ప్రజల కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పోర్నకంటి స్వామి ప్రవీణ్, ఎం.ఎల్లమ్మ యాదగిరి, ఐఎన్‌టీయూసీ నాయకులు వి.కోటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు పి.శ్రీనివాస్, ఏఐసీటీయూ నాయకులు దానయ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ దగ్గర తీసుకోండి..!

- డీఎండ్‌హెచ్ఓ వింత సమాధానం
- కలెక్టర్‌కు మీదకు నెట్టేస్తున్న వైనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజలకు సేవ చేయాల్సిన కొందరు అధికారులు వింతగా ప్రవర్తిస్తున్నారు. గౌరవప్రదమైన వృత్తిలో ఉండి ఇతరులకు ఆదర్శంగా నిలవాల్సిందిపోయి కొన్ని విషయాలను ఇతరులపైకి నెట్టేస్తూ బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకు నిదర్శనమే మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి తీరు.

అసలేం జరిగిందంటే..?

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్యశాఖలో డిప్యుటేషన్లను రద్దు చేస్తూ ఉత్వర్వులు జారీ చేసింది. ఎమర్జెన్సీకి మినహాయింపును ఇచ్చింది. ఈ అంశాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని జిల్లాల్లో డిప్యుటేషన్ రద్దు ప్రక్రియ సరిగా చేపట్టలేదని ఆరోపణలు వచ్చాయి. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఈ ప్రాసెస్ ఎలా జరిగిందో తెలుసుకుందామని ప్రయత్నిస్తే డీఎంఅండ్‌హెచ్‌ఓ సహకరించలేదు. డిప్యుటేషన్ లిస్టు కావాలని సదురు అధికారిని అడిగితే 'కలెక్టర్ దగ్గరికి వెళ్లి తీసుకోండి.. లేదంటే కలెక్టర్ నుంచి లిస్టు రాగానే ఇస్తాను" అంటూ వింత సమాధానం ఇచ్చారు. నిజంగానే లిస్టు కలెక్టర్ దగ్గరి నుంచి తిరిగి రాకపోతే.. కొందరి డిప్యుటేషన్లను ఎలా కొనసాగిస్తున్నారు..? కలెక్టర్ నుంచి లిస్టు వచ్చాకనే డిప్యుటేషన్ నుంచి మినహాయింపు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ డీఎంఅండ్‌హెచ్ వ్యవహార శైలి చూస్తుంటే ముందే మినహాయింపు ఇచ్చి.. ఆ తర్వాత కలెక్టర్‌కు లిస్టును పంపినట్టుగా కనిపిస్తున్నదని ఆరోపణలు వస్తున్నాయి.

బాధ్యత మరిచిన అధికారి

దీన్ని బట్టి చూస్తే ఆ అధికారికి తన విధుల పట్ల ఎంత బాధ్యత ఉందో ఇట్టే అర్థమవుతుంది. తన శాఖ బాధ్యతలను ఏకంగా జిల్లా కలెక్టర్ మీదకే నెట్టేశారంటే ఆయనఎంతటి ఘనుడో అర్థమైపోతుంది. డీఎంఅండ్‌హెచ్ వ్యవహార శైలిని బట్టి చూస్తే జిల్లాలో డిప్యుటేషన్ ప్రక్రియ సర్కార్ రూల్స్ ప్రకారం జరిగిందా..? లేదా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ సక్రమంగానే జరిగితే.. ఆ విషయాలను బయటికి చెప్పడానికి ఎందుకు నిరాకరిస్తున్నారో ఆయనకే తెలియాలి.

ఉద్యోగుల్లో చర్చ..

డిప్యుటేషన్ల రద్దుపై వైద్య, ఆరోగ్యశాఖలో జోరుగా చర్చ జరుగుతోంది. డిప్యుటేషన్‌పై వచ్చిన కొందరు ఏండ్లుగా ఒకే చోట కొనసాగుతూ జిల్లాపై పట్టు సాధించారు. వారు 'ఆడిందే ఆట.. పాడిందే పాట' గా ఉందనే ఆరోపణలు వస్తున్నాయి. ఎంత మంది డీఎంఅండ్‌హెచ్‌ఓలు మారినా.. వీరి స్థానం మాత్రం పదిలంగానే ఉంటుంది. వీరి 'బాసిజాన్ని' భరించలేని కొందరు.. డిప్యుటేషన్ రద్దయినా.. వీరు ఇక్కడే కొనసాగుతుండటంపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు. లేని ఎమెర్జెన్సీ సృష్టించి వీరిని ఎందుకు ఇక్కడే కొనసాగిస్తున్నారు..? అని కొందరు గుసగుసలా డున్నట్టు తెలుస్తోంది. డిప్యూటేషన్ రద్దు వ్యవహారంపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరిపించాలని పలువురు కోరుతున్నారు.

'పట్టుదలతోనే మంచి ఫలితాలు సాధించాం'



నవతెలంగాణ - చైతన్యపురి

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్, ఎస్సై ఫలితాలలో కృషి, పట్టుదలతోనే అత్యుత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రంలోనే అగ్రగామి సంస్థగా ఏస్(ఐఏసిఈ) కోచింగ్ సెంటర్ ఉందని ఆ సంస్థ చైర్మన్ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు. చైతన్యపురిలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాలలో 1500 మందికి పైగా, 117 మంది ఎస్సై ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. గ్రూప్ -4 ఫలితాల్లో కూడా ఎక్కువ మొత్తంలో ఉద్యోగాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 16 చైతన్యపురిలోని సాయి గార్డెన్స్‌లో విజయోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జైళ్ల శాఖ డిఐజి డాక్టర్ డి.శ్రీనివాస్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లోని ఉప్పల్ రామంతపూర్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి టెంపుల్‌లో బుధవారం నిర్వహించిన వసంత పంచమి వేడుకలకు తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ - తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరయ్యారు. సరస్వతీ పూజ సమితి రామంతపూర్ ఆధ్వర్యంలో సరస్వతి మాత జయంతి సందర్భంగా సరస్వతి మాత దగ్గర పెట్టి, పూజ చేసిన పుస్తకాలను 11 మంది స్టూడెంట్స్‌కు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోనగిరి శ్రీనివాస్, మంజునాథ గుప్త తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - నాగోల్



నిరుపేదలకు జగిని ఫర్నిచర్ చేయూత

నవతెలంగాణ - చైతన్యపురి

నిరుపేదలను చేరదీసి వారికి చేయూతనందిస్తూ జగిని ఫర్నిచర్ నిర్వాహకులు ఆదర్శంగా నిలుస్తున్నారని మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవి కుమార్, ఆర్కే పురం డివిజన్ కార్పొరేటర్ రాధ ధీరజ్ రెడ్డి అన్నారు. ఫిన్ బధిరుల పాఠశాల ఆవరణలో దివ్యాంగులైన మహాలక్ష్మి, శివకుమార్ జంటకు జగిని ఫర్నిచర్ నిర్వాహకులు జగిని శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో బుధవారం ఆదర్శ వివాహం జరిపించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ నిరుపేదలకు తనవంతు సహాయాన్ని అందించాలనే లక్ష్యంతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. హిందూ సాంప్రదాయం ప్రకారం వేద బ్రాహ్మణులతో పూస్తే, మెట్టెలు, పట్టు వస్త్రాలను ఉచితంగా అందించి, దివ్యాంగుల జంటకు అంగరంగా వైభవంగా వివాహం జరిపించామన్నారు. ఇప్పటి వరకూ జగిని ఫర్నీచర్ నేతృత్వంలో 40 జంటలకు వివాహాలను జరిపించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి బాల రాజు గుప్తా, పెద్ది శ్రీనివాస్, జగిని విజయ్, వూర రమేష్, నాంపల్లి శ్రీనివాస్ గుప్తా, పద్మ నారాయణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్, మేయర్‌ను కలసిన కార్పొరేటర్





నవతెలంగాణ -నాగోల్

జీహెచ్ఎంసీ కమిషనర్ డి.రోనాల్డ్ రోస్, మేయర్ గద్వాల విజయలక్ష్మిలను బుధవారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ నాథ్ యాదవ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత నాగోల్ డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఆ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాగోలు డివిజన్‌లో ఆయా కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. కమిషనర్ రోనాల్డ్ రోస్, మేయర్ విజయలక్ష్మిలు స్పందిస్తూ..సమస్యలను పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.


జలమండలిలో టీజీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీజీవో సెంట్రల్ కమిటీ సూచనల మేరకు జలమండలిలో టీజీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో టీజీవో హైదరాబాద్ జిల్లా సెక్రటరీ, జలమండలి శాఖ అధ్యక్షుడు మహమ్మద్ ఖాదర్ బుధవారం ప్రారంభించారు. ఇందులో జలమండలిలో ఉన్న గెజిటెడ్ ఆఫీసర్లు అందరూ సభ్యత్వం పొందారు. వారందరికీ ఆయన రశీదు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎంలు సరస్వతి, చంద్రజ్యోతి, కేదారేశ్వరి, సుగంధిని, టీజీవో జలమండలి శాఖ ఈసీ మెంబర్లు రమేశ్ బాబు, ఉత్తమ్ సింగ్, భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే జ్యువెలరీ షాపులో చోరీ



నవతెలంగాణ -మలక్‌పేట్

పట్టపగలే అక్బర్‌భాగ్ ఏరియాలోని కిశ్వ జ్యువెలరీ జ్యూవెల్లరి షాపులో బుధవారం చోరీ జరిగింది. షాపు యజమాని తెలిపిన వివరాల ప్రకారం..మధ్యాహ్నం సమయంలో బంగారం కొనుగోలు చేయడానికి ఓ వ్యక్తి వచ్చాడు. కొద్ది సేపటికే మరో గుర్తు తెలియని వ్యక్తి వచ్చి నగల రేట్లు అడుగుతుండగా...మూడో వ్యక్తి ఏకంగా కత్తితో లోపలికి వచ్చాడు. వెంటనే యజమాని కొడుకు సజావుర్ రెహ్మాన్ పై దాడి చేశాడు. మిగిలిన ఇద్దరు షాపులో ఉన్న సుమారు రూ. 12 లక్షలు ఖరీదు చేసే నగలను మూటకట్టుకున్నారు. కండ్లు మూసి తెరిచే సరికి నగలు పోవడం, యజమాని కొడుకుకి గాయాలు కావడం జరిగింది. ఇదంతా సినిమా తరహాలో జరిగిపోయింది. అందరూ చూస్తూ ఉండగానే దొంగతనం చేసి, ద్విచక్ర వాహనాలపై పారిపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని, పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు పేర్కొన్నారు.

నవతెలంగాణ-బడంగ్ పేట్



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్‌గూడ గ్రామంలోని శ్రీ కృష్ణ దేవాలయంలో సివైఆర్.కాలనీ అధ్యక్షులు, దేవాలయ కమిటీ చైర్మన్ దగ్గుల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవాలయం, శివాలయం, దుర్గామాత ఆలయాలపై గోపుర నిర్మాణాలకు వేద పండితులు బుధవారం ప్రత్యేక పూజలు చేసి, నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోపురాల దాత దేవపూజర లక్ష్మిదంతేష్, దేవాలయ కమిటీ సభ్యులు దేవపూజర లక్ష్మి కల్యాణి, నరేందర్‌రెడ్డి, కృష్ణ మూర్తి, వెంకటేశ్వర్ రావు, యశశ్వీ, రమ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సాయం చేస్తా : ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ ఫేజ్ -1లో భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం చేసిన భూమి పూజలో పాల్గొన్నారు. ఆయన వెంట దుబ్బాక శేఖర్, పొన్నాల తిరుమల్, కోస్గి శంకర్, కనకరాజ్, నర్సిరెడ్డి తదతరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో వాస్తు మార్బుల్స్ కంపెనీ హమాలీ గేట్ మీటింగ్ బైరాములగూడలో బుధవారం సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ..కార్మిక వ్యవసాయ కూలీలు, రైతుల సమస్యల పరిష్కారంతో పాటు సామాన్య ప్రజలపై మోపుతున్న పన్నులు అధిక ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26,000, నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోరుతూ ఇంటింటికీ ప్రచారం, సంతకాల సేకరణ జరుగుతుందని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లు పూర్తైనా రైతన్న, కార్మిక, వ్యవసాయ కూలీల, సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీని విస్మరించిందని మండిపడ్డారు. నిరుద్యోగం 50 ఏండ్ల గరిష్ట స్థాయికి చేరిందని, శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయి ధరలను నియంత్రిస్తామని చేసిన వాగ్దానం అమలు కాకపోగా ధరలు కనివిని ఎరగని రీతిలో 30 నుండి 56 శాతం వరకు పెరిగాయని వివరించారు. పెట్రోలు ఉత్పత్తులపై పన్నుల వాటాను 243 శాతానికి పెంచారని గుర్తుచేశారు. స్విస్ బ్యాంకుల నుండి నల్ల ధనాన్ని వెనక్కి తీసుకొచ్చి, పేదవారి బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తామన్న మాటలు నీటి మూటలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తెచ్చారని మండి పడ్డారు. ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెకు అన్ని రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, యాదయ్య, సుధాకర్ రెడ్డి, కృష్ణ, నరసింహ, నాంపల్లి శ్రీరాములు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తుర్కయంజాల్

ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి యాదయ్య కార్మికులకు విజ్ఞప్తి చేశారు. తుర్కయంజల్ చౌరస్తాలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఏఐటీయూసీ కార్మిక నాయకులు బుధవారం ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్ ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక దోపిడీ తీవ్రమైందని అన్నారు. అందులో భాగంగానే మోడీ కార్మిక చట్టాలను మార్చి లేబర్ కోడ్‌లుగా తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, ఆనంద్ చెక్క యాదగిరి, నరసింహ, కోట్యా నాయక్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-హయత్ నగర్



ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పారిశ్రామిక కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొనాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా సబ్ కమిటీ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆటోనగర్ పారిశ్రామిక వాడ నుండి ఎల్బీనగర్ సర్కిల్ వరకు బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీకి ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ఎన్ పద్మ, సీఐటీయూ రంగారెడ్డి జిల్లా నాయకులు వీరయ్య, గిరిజన సంఘం నాయకులు గోపీనాయక్, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రమావత్, సక్రు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు క్రిష్ణ, ఐఎఫ్‌టీయూ ఆటో సంఘం నాయకులు లింగం, ఏఐటీయూసీ హయత్ నగర్ మండల అధ్యక్షులు సోమన్న, ఆటో ట్రాలీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బీచుపల్లి. శ్రీధర్ రెడ్డి, శంకర్, ఇసుక లోడింగ్ అన్లోడింగ్ నాయకులు నాగరాజు, సురేందర్, అంకన్న, ముత్తయ్య ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్న కేసీఆర్

కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ - బడంగ్‌పేట్

రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్ మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేయటానికి ప్రయత్నం చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆనాడు కృష్ణా జలాల వాటా కోసం ట్రిబ్యునల్ మీటింగ్స్ వెళ్లని నాటి కేసీఆర్ సర్కార్..ఇప్పుడు మళ్లీ మాయమాటలు చెబుతున్నారని మండి పడ్డారు. పదేండ్లు ఏం చేశారని, ఫామ్ హౌస్‌లో పడుకున్నారా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం కట్టి లక్షన్నర కోట్లు వృథా చేసి...కృష్ణా, గోదావరి జలాల వాటను ఆంధ్రకు కట్టబెట్టి ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్‌పై మాయమాటలు చెబితే జనం నమ్మే స్థితిలో లేరన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల కోసం కేసీఆర్ జిమ్మిక్కులు, సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టులకు మంగళం పాడి రంగారెడ్డి జిల్లాను ఏడారి చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ గల్లీలో, ఢిల్లీలో లేదన్నారు. ఎంపీ ఎన్నికలతో కారు షెడ్డుకు పోవడం ఖాయమని జోస్యం చెప్పారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మేయర్



నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్‌లో ఉన్న శ్రీ గణేష్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి బుధవారం స్థానిక కార్పొరేటర్ బండారి మనోహర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అంతేకాదు త్వరగా రోడ్డు పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

ఏసీపీకి పుష్పగుచ్ఛం అందజేసిన మధుసూదన్



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

వనస్థలిపురం ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన పి.కాశీరెడ్డిని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎల్బీనగర్ సీఐగా బాధ్యతలు నిర్వహించిన కాశీ రెడ్డి ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి, శాంతి భద్రతల పరిరక్షణలో తనదైన ముద్ర వేసుకున్నారని గుర్తుచేశారు. ఆయన వివాద రహితుడు, మృదుస్వభావి అని కొనియాడారు. ఆయన సేవలు ప్రజలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.

జాతీయ అంతర్ జిల్లాల

జూనియర్ అథ్లెటిక్స్‌కు బడంగ్‌పేట్ విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ - బడంగ్‌పేట్

గుజరాత్ రాష్ట్రంలో జరుగబోయే జాతీయ అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ పోటీలకు బడంగ్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొరన్ అర్జున్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల16 నుండి 18వ తేదీ వరకు గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ సిటీలోని నవరంగ్‌పురాలోని గుజరాత్ యూనివర్సిటీలో జరగబోయే 19వ జాతీయ అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్ మీట్-2024 కోసం గత నెల 4న సరూర్ నగర్ అథ్లెటిక్స్ ప్రధాన మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్ ద్వారా ఇద్దరు అథ్లెట్లను నేరుగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు.

ఈ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు పాఠశాల జిల్లా ఉపాధ్యాయులు స్పోర్ట్స్ కిట్, స్పోర్ట్స్ బ్యాగ్‌ను అందజేసినట్టు తెలిపారు. లస్కర్ నవీన్ కుమార్ (10వ తరగతి)అండర్ -16 బాలుర విభాగం హైజంప్, కేతావత్ ధనలక్ష్మి అండర్ -16 బాలికల విభాగం లాంగ్ జంప్ వీరు జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్

ఎంపీడీఓగా శ్రీవాణి బాధ్యతలు



నవతెలంగాణ- అబ్దుల్లాపూర్ మెట్

అబ్దుల్లాపూర్‌మెట్ ఎంపీడీఓగా శ్రీవాణి బుధవారం బాధ్యతలు మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీ నగర్ మండలం ఎంపీడీఓగా విధులు నిర్వహించిన ఆమె బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన మమతబాయి మల్కాజిగిరి జిల్లా, షామీర్ పేటకు బదిలీపై వెళ్ళారు. గత కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల అధికారులను విడతల వారీగా బదిలీ చేస్తూ వస్తుంది. ఈ బదిలీల్లో భాగంగా ఎంపీడీఓ లను కూడా బదిలీ చేసింది.

శ్రీరామ్ కళాశాలలో వసంత పంచమి వేడుకలు

నవతెలంగాణ - చైతన్యపురి

ఆర్కేపురంలోని శ్రీరామ్ డిగ్రీ కళాశాలలో బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆ కళాశాల చైర్మన్ దాచేపల్లి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఏ పండుగ వేడుకైనా విద్యార్థులకు తెలియజేసే విధంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగమణి, సిబ్బంది నాగలత, నాగమణి, రామసుధ, రామశేషు, రవీంద్రన్, నాగేశ్వరరావు, వెంకన్న, శ్వేతా గుప్తా, నవనీత, మానస తదితరులు పాల్గొన్నారు.



కొత్తపేటలో ముకుంద జ్యువెలరీ షాప్ ప్రారంభం



నవతెలంగాణ - చైతన్యపురి

కొత్తపేటలో ముకుంద జ్యువెలరీ షో రూమ్‌ను బుధవారం కార్పొరేటర్ పవన్ కుమార్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండీ నరసింహారెడ్డి మాట్లాడుతూ మొట్టమొదటి జ్యువెలరీ ఫ్యాక్టరీ అవుట్ లెట్‌ను ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంత బంగారం కొంటే..అంత వెండి ఉచితంగా, మేకింగ్ చార్జీ లేకుండా కస్టమర్లకు అందజేయడం జరుగుతుందన్నారు. కేపీహెచ్‌బీ, ఖమ్మం నందు తమ బ్రాంచీలను ప్రారంభించినట్టు తెలిపారు. ఊహించిన దాని కంటే ఎక్కువ సక్సెస్ కావడంతో కొత్తపేటలో కూడా నూతన బ్రాంచ్‌ను ప్రారంభించడం జరిగిందని అన్నారు.



ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-శామీర్‌పేట

ఓ యువకుడు చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం హర్దోల జిల్లా బిల్గారం గ్రామానికి చెందిన సుమేష్ (24) కొంతకాలంగా తెలంగాణలోని మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో నివాసం ఉంటూ ఐస్ క్రీమ్ అమ్ముతూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా బుధవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో లక్ష్మాపూర్ నుంచి తిమ్మాపూర్ వెళ్లే దారిలో అడవి దగ్గర ఓ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని అటువైపు వెళ్లిన గ్రామస్తులు 100 నెంబర్‌కు డయల్ చేసి సమాచారం ఇవ్వడంతో శామీర్ పేట పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిసరాలను పరిశీలించారు. మృతదేహాన్ని కిందకు దించి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు

ఆలయంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రత్యేక పూజలు



బీడీఎల్ భానూర్ యూనిట్ గేట్ మీటింగ్ కా. యాదగిరి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సభలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పాల్గొని మాట్లాడారు. 2014 నాటికి కేంద్ర ప్రభుత్వ రంగా సంస్థల కార్మికుల సంఖ్య 13,51,306 ఉండగా 2019 నాటికి 10,32,846కు తగ్గిందన్నారు. 2022 నాటికి ఈ సంఖ్య మరింత దిగజారి 8,41,092కు చేరిందని, అంటే మోడీ ప్రభుత్వ 10 ఏండ్ల పాలనా కాలంలో 5,10,212 మంది కార్మికులు తగ్గారని తెలిపారు.కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య గణనీయంగా పెరిగి శ్రమదోపిడీ చేయడం అన్యాయమన్నారు. 2024 జనవరి 26 నాటికి పబ్లిక్ సెక్టార్ డిజిన్వెస్ట్‌మెంట్ రూ. 5,77,738.30 కోట్లుగా ఉందని, ఇందులో బీజేపీ పాలనలోనే రూ. 4,52,342.05 కోట్ల

కులాంతర వివాహితులను

ఆదర్శ భారతీయులుగా గుర్తించాలి



- కులాంతర మతాంతర వివాహితుల ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు

నవతెలంగాణ - ముషీరాబాద్

తెలంగాణలో కుల దురంహాకారపు హత్యలు, దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని, కులాంతర మతాంతర వివాహ జంటలకు రక్షణ లేని పరిస్థితి ఉందని పలువురు వక్తలు అన్నారు. ఈ హత్యలు, దాడులను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కులాంతర మతాంతర వివాహితులను ఆదర్శ భారతీయులుగా గుర్తించాలని బుధవారం ప్రేమికుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కులాంతర మతాంతర వివాహితులు ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనంలో కుల నిర్మూలన సంఘం కన్వీనర్ గుప్తా జోష్ణ, సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్ వినయ్ కుమార్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ స్కైలాబ్ బాబు, టీపీఎస్‌కే అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు జి రాములు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న నిచ్చెన మెట్ల కులవ్యవస్థలో మనం ఉన్నామన్నారు. కాషాయ కాలుష్యం నడుమ ప్రేమికుల రోజున "కులాంతర, మతాంతర వివాహితుల" ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం నిజంగా ఒక సాహసం అని ఎంతో సంతోషం అని అన్నారు. కులాంతర మతాంతర వివాహాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పరంగా ప్రచారం గాని రక్షణ గాని, కులాంతర వివాహాల పరిరక్షణకు ఒక సమగ్రమైన చట్టం రావాలి అన్నారు. కుల దురహంకార హత్యలను, దాడులను తీవ్రమైన నేరంగా పరిగణిస్తూ.. నిందుతులను శిక్షించే విధంగా పాలకులుగాని ప్రభుత్వ యంత్రాంగం గాని లేదన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ జరిపి నిందుతులను కఠినంగా శిక్షించాలనే డిమాండ్ నేటికి అమలు జరగలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. కుల సమస్యను పాఠ్యాంశాల్లో చేర్చి కుల నిర్మూలన మార్గాలను ప్రతిపాదించాలని కోరారు. కుల నిర్మూలన జరగాలంటే రక్త సంక్రమణ జరగాలని, అంబేద్కర్ చెప్పిన అంశాలను చేర్చి కుల రహిత సమాజానికి, దారులు వేయాలని సూచించారు. కులాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సాహించేటట్టు జంటలకు ప్రోత్సాహకాన్ని కనీసం రూ. 5,00,000 కులాతీతంగా, మతాతీతంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కులాంతర, మతాంతర వివాహం చేసుకున్న వారికి, వారి పిల్లలకు "ఆదర్శ భారతీయులు" గా గుర్తించి వారికి విద్య, ఉద్యోగాల్లో కనీసం 2శాతం రిజర్వేషన్ కేటాయించాలని కోరారు. కుల నిర్మూలన కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం కొంత స్థలాన్ని కేటాయించాలనిచ డబుల్ బెడ్రూం పథకంలో వారికి ప్రత్యేక కోటా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

'దేశంలో తగ్గుతున్న కార్మికుల సంఖ్య'

నవతెలంగాణ-సిటీబ్యూరో

బీడీఎల్ భానూర్ యూనిట్ గేట్ మీటింగ్ కా. యాదగిరి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సభలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పాల్గొని మాట్లాడారు. 2014 నాటికి కేంద్ర ప్రభుత్వ రంగా సంస్థల కార్మికుల సంఖ్య 13,51,306 ఉండగా 2019 నాటికి 10,32,846కు తగ్గిందన్నారు. 2022 నాటికి ఈ సంఖ్య మరింత దిగజారి 8,41,092కు చేరిందని, అంటే మోడీ ప్రభుత్వ 10 ఏండ్ల పాలనా కాలంలో 5,10,212 మంది కార్మికులు తగ్గారని తెలిపారు.కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య గణనీయంగా పెరిగి శ్రమదోపిడీ చేయడం అన్యాయమన్నారు. 2024 జనవరి 26 నాటికి పబ్లిక్ సెక్టార్ డిజిన్వెస్ట్‌మెంట్ రూ. 5,77,738.30 కోట్లుగా ఉందని, ఇందులో బీజేపీ పాలనలోనే రూ. 4,52,342.05 కోట్ల డిజిన్వెస్ట్‌మెంట్ జరగడం తెలంగాణ రాష్ట్రంలో బీఈఎల్ 48.86 శాతం, బీహెచ్ఈఎల్ 36.83 శాతం, హెచ్ఏఎల్ 28.36 శాతం, మిధాని 26 శాతం, బీడీఎల్ 25.07 శాతం డిజిన్వెస్ట్‌మెంట్‌కు గురైందన్నారు. మేజర్ పోర్ట్ చట్టాని ఆమోదించారని, బీమా కంపెనీలలో పబ్లిక్ షేర్లను అమ్మకాలకు పెట్టిందని, కోలిండియా సవరణ చట్టాన్ని అమల్లోకి తెచ్చి బొగ్గు గనులను ప్రయివేటు సంస్థలకు దారదత్తం చేస్తున్నదని తెలిపారు. దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బందలో బీడీఎల్ కార్మికులు ఐక్యంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్, బీడీఈయూ (సీఐటీయూ) నాయకులు శ్రీధర్, కృష్ణారావు, వినోద్, ప్రమీలారాణి, జయశ్రీ, తెలంగాణ యూనియన్ నాయకులు కాశిరెడ్డి, శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి తదితరులున్నారు.



అంబర్‌పేట్ మండలం పరిధిలో ఉన్న ముస్లింలకు షాధి ముబారక్ చెక్కులను హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ అధ్వర్యంలో ఎమ్మెల్యే అహమద్ బిన్ అబ్దుల్లా బలాల బుధవారం చెక్కులను పంపిణీ చేశారు. ముస్లింలకు చేయూత నిచ్చేందుకు అర్హులైన వారికి చెక్కులను అందించామన్నారు.
నవతెలంగాణ-మలక్‌పేట్

IN THE COURT OF THE HON'BLE, JUNIOR CIVIL JUDGE- CUM JUDICIAL MAGISTRATE OF FIRST CLASS. AT: ACHAMPET
O.S.NO 277 OF 2023

Between:
1.Konduru Sharadha, W/o. Late Konduru Ganesh, Aged about 56 years, Occ: Housewife, R/o. H.No.4-2-135/1, Badichowdi, Sultan Bazar, Hyderabad-500001.
2. Kondur. Sabitha, W/o. Late Konduru Ganesh, Aged about 72 years, Occ: Housewife, R/o. H.No. 37-93/137/4, Madhura Nagar, Near Jagruthi Bank, Neredmet, Malkajgiri-500056.
3.K. Madhavi, w/o G. Babu Rao, Aged about 43 years. Occ: House wife. R/o.4-2-572 to 574, Sultan Bazar, Nampally, Hyderabad-500001.
4. K. Anil Kumar S/o. Late Konduru Ganesh, Aged about 34 years, Occ: Pvt Employee. R/o. H.No.4-2-135/1, Badichowdi, Sultan Bazar, Hyderabad-500001.
5. Renikunda Meenakshi, W/o. R.Mallikarjun, D/o. Late Konduru. Ganesh, Aged about 38 years, Occ: Housewife, R/o. H.No. 37-93/137/4, Madhura Nagar, Near Jagruthi Bank, Neredmet, Malkajgiri-500056.
6.K. Bharathwaj S/o. Late Konduru Ganesh, Aged about 36 years, Occ: Pvt Employee. R/o. H.No. 37-93/137/4, Madhura Nagar, Near Jagruthi Bank, Neredmet, Malkajgiri-500056. ...Plaintiffs
AND
1. The Tahsildar, Achampet Mandal. Nagarkurnool District.
2. All Concerned ...Defendants
Sir/Madam
Please take a notice that Plaintiffs are filed the above suit to declare the Plaintiff's as Legal heir to the property of Late Konduru Ganesh i.e., All that agriculture land bearing Sy.No.342/A/1 to an extent of Ac.2.37 Guntas situated at Achampet village and Mandal, Nagarkurnool District and bounded by :NORTH : Land of Valapatla Village, SOUTH : Plot of Katta Parvatamma, EAST : Land of Sukumar Reddy and Shankarariah others lands, WEST : Sy.No. 343 and Plots of Konduru Sudhakar.Therefore, all concerned are hereby informed that the above suit is coming up for appearance/objections if any to be filed in the above suit to declare the Plaintiffs as legal heir of Late Konduru Ganesh to the above said property. Should anybody have any objections whatsoever they may do so by appearing either in person or through an advocate on **28-02-2024 at 10.30 AM** before the above-mentioned court failing which the matter will be decided as per law.
(By Order of the Hon'ble Court)
B. Naveen Kumar Varma, Advocate
37-93 Madhura Nagar Road No -1, Neredmet- 500056, Phone:8978832224

IN THE COURT OF THE HON'BLE III rd ADDITIONAL CHIEF JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD
O.OP No. 8 of 2021

Between
Mohd. Yousuf ...Petitioner
VERSUS
Noble Educational Society & others ...Respondents

COURT NOTICE

To,
1. K.Yogita (Joint Secretary), D/o.Venkataiah, R/o.6-5-217, Self Finance Colony, Vanasthalipuram, Hyd.
2. R. Pravallika (Member), D/o. Ramoji sudershan, R/o.1-114/3/1, KothaPally, Nizamabad Dist.
Please take notice that the petitioner herein had filed the above case against the respondents in which you are respondent No. 6 & 8 for dissolving the illegal body formed on paper of Noble Educational society with registered No.1823/2004
The Hon'ble Court has posted the matter on the 23rd Feb 2024 at 10:30 AM for your appearance. Therefore you are hereby required to be present before the Hon'ble Court as otherwise further proceedings in the matter would be carried on.
(By order of the Court)
B.SHYAM SUNDAR RAO
ADVOCATE
Plot No.29, New Maruthi Nagar, Karmanghat, Hyderabad-500097
Ph.No.9848334422

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS, AT: SECUNDERABAD
O.S.NO.58 OF 2024

BETWEEN:
1.Smt.Dasari Mary Philomena, W/o.Late Dasari Rayanna,
2.Soumya Dasari, W/o.Anil Kumar Bellamkonda, D/o.Late Dasari Rayanna,
3.Sandesh Dasari, S/o.Late Dasari Rayanna, All are R/o.Plot No.32, Sancharapuri Colony Phase-I, New Bowenpally, Secunderabad, Hyderabad ...Plaintiffs
AND
1. The Tahsildar Tirumalgherry Mandal, Hyderabad
2. All Concerned ...Defendants
To,
All Concerned ...Defendants
Whereas the above named Plaintiffs filed the above suit to declare them as Legal Heirs of Late Dasari Rayanna, the suit is posted to 05.03.2024 for your appearance at 10.30 A.M. before this Hon;ble court, in person or through advocate, failing which the matter will be decided on merits.
// BY THE ORDER OF THE COURT//
A.G.ARAVIND REDDY
A.SANJEEVA REDDY,
ADVOCATES
Off: 4-119,Opp:HPS,Ramanthapur, Hyderabad-13.Cell: 9866929006.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM VIII ADDL. METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DIST AT: MEDCHAL
O.S.NO. 757 OF 2023

BETWEEN :
Smt. Geedolu Padma & 3 others ...Plaintiffs
AND
The Tahasildar, Medchal mandal Medchal-Malkajgiri District & others ...Defendants
To,
1)The Tahasildar (MRO), Medchal mdl, Medchal-Malkajgiri Dist.
2) All concerned
Please take notice that the above suit vide O.S.No.757 of 2023 is filed by the plaintiffs against the defendants to declare them as legal heirs of Late Geedolu @ Deedi Srinivas and the said suit is posted **on 18.03.2024** for your appearance and counter if any, therefore you are hereby called upon to appear either in person or through an advocate in the above suit before the above said court **on 18.03.2024 at 10.30 AM** failing which the suit will be decided on merits in your absence.
//BY ORDER OF THE HON'BLE COURT//
SD/-
K.BHEEMAIAH
ADVOCATE
Off: H.No.3-4-41, Bagh Ameer, Near Hanuman Kaman, Kukatpally, Hyd-72 , Ph: 8184989575

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited L.B.Nagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri.Panguluri Hanmanth Venkateswarlu, S/o.Panguluri Laxminarayana allias Panguluri Lakshminarayana,** approached our client for finance and accepted to deposit his title deeds in respct of his property i.e. All that the Eastern Portion of house No.1-2-171/9, PTI No.1030112933, having its plinth area 200 Sft, of A.C.C., admeasuring 60.7 Sq.yards or 50.74 Sq.mtrs, (Out of 135.5.Sq.yards), Plot No.9/A North Part, in Survey No.170, Situated at Block No.2, Kothapet Old Village, under GHMC, L.B.Nagar circle, Uppal Revenue Mandal, Medchal Malkajgiri District and Bounded as follows:-
NORTH: 2'-0' Common Passage
SOUTH: Plot No.9/A South Part
EAST: 20' Wide Road
WEST: Remaining Portion of H.No.1-2-171/9
towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within **7 days** from the date of this publication or else our clinet will proceed with the transaction.
S.SRINIVAS RAO
A.SUPRIYA
ADVOCATES
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn. East Kalyanpur, Uppal, Hyderabad-500 039
Cell: 9948104019

PUBLIC NOTICE

The general public are hereby informed that my client Mr. Mvvs Chowdary,S/o M Subbarao, resident of Hyderabad , is hereby intending to purchase the property belongs to the Organaisation of "CHRISTIAN OUTREACH MINISTRIES PROPERTIES TRUST" Registred on 26-04-2007, at SRO Medchal, vide Document No.7938/2007. Plot no.110, extent 404 sq.yards. situated in survey Nos. 72, 73, 78, 79, 80, 82, 83 and 84 part in the layout known as "Mahalaxmi Residency-phase-1" at Dabilpur/Dabeerpur Village, Medchal-Malkhajgiri District. T.S. Through present board authorized members 1. Mr. Koyyada Yesurathnam,(Treasurer Trustee, existing board) S/o K.Samuel, 2. Mr. Munigala Danaiah @ Daniel (secretary Trustee, existing board) S/0 Munigala Abraham,
Any individual/firm/company or any other legal entity having any objections, they can place the same before the undersigned with all original relating documents with writing within 10 (ten) days from today. otherwise my client will proceed with the registration of the sale deed and no claim thereafter will be entertained.
N.V.S.RAMANARAO,
Advocate,
Plot No.27, M L R Colony, Dammaiguda, Hyderabad - 500083.
Ph: 9848995399, 9391010040.

IN THE COURT OF THE HON'BLE IInd SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI
O.S. No. 77OF 2023

BETWEEN:
M/s GAYATHRI HOMES, Represented by its Managing Partner, Anugu Rama Rao and another ...Plaintiffs
V/s
The Thasildar Office,GhatkesarMandal, Medchal Malkajgiri District and 3 others ...Defendants

NOTICE

To.
1. M. Vijaya Kumar, S/o. M. Ramaiah, R/o. H.No.2-3-647/B /5, Presently residing at H.No.2-3-6036/14/A/1, Prem Nagar, Amberpet, Hyderabad,Telangana-500013. (Defendant No.2)
2. Sri AnavenaSadanandam, S/o Odelu, R/o.H.No.9-6-543, Vittal nagar,Godhawarikhani, Karim nagar Dist. (Defendant No.4)
Take Notice that the Plaintiff has filed the above suit against the Defendants. The Defendant No.1 set exparte and Defendant No.3 filed Vakalat forfeited. The Defendant No.2 & 4 have not received the summons by this Hon'ble Court/R.P.A.D covers returned. This Hon'ble Court order to issue substitute summons through this Publication for your appearance on 15-03-2024 at 10.00 AM be present in person or through your Advocate failing which the case will be set exparte accordingly.
//BY ORDER OF THE COURT//
CH. VENKATESWARULU
P. SURESH KUMAR
Advocates
H.No:3-18-110/401, Krishna Residency, Ramanthapur, Hyderabad.
Mobile No.8074740526

IN THE COURT OF THE I ADDL. DISTRICT JUDGE AT WARANGAL
A.S.No. 173 of 2022.

Between:-
Syed Ali Hyder ...Appellant
And
Sakina Begum and others ...Respondents

NOTICE

To
R-1) Sakina Begum, D/o. late Syed Altaf Hussain, W/o./o. late Syed Zawar Hussain. Age: 88 years, Occu: Household, R/o. H.No.22-1- 701 to 705/8A, Noor Khan Bazar, Darul Shifa, Hyderabad.
R-2) Fathima Begum, D/o. late Syed Altaf Hussain, Age: 87 years, Occu: Household, R/o. H.No.16-4-80, Chanchalguda, Hyderabad.
R-3) Zahra Begum @ Surayya, D/o. late Raza Hussain, W/o. Mir Abid Ali, Age: 75 years. Occu: Household, R/o. H.No.22-2-527, Noorkhan Bazar, Hyderabad.
R-4) Abbasi Begum @ Sulthana, D/o. late Syed Raza Hussain, W/o. Sikandar Ali, Age: 72 years. Occu: Household, R/o. H.No.17-1-135, Rain Bazar, Idibazar, Hyderabad.
R-5) Buttul Shaheen, W/o. Abbas Hussain, Age: 63 years, Occu: Household, R/o. H.No.22-2-693/1, Darul Shifah, Hyderabad.
R-6) Noor Jahan, W/o. Syed Abid Hussain. Age: 78 years, Occu: Household, R/o. H.No.12-2-719, Rethibouli Road, beside Hotel Imran. Hyderabad.
R-7) Syed Murthuza Hussain, S/o. late Abid Hussain, Age: 57 years, Occu: Business, R/o. H.No.12-2-179, Rethibouli Road, Hyderabad.
Please take notice that the above appeal vide A.S.No.173/2022 filed by the appellant aggrieved by the judgment and decree in dismissing the suit of O.S.No.921/2012 in respect of suit schedule property and the same is posted for your appearance on 11-03-2024. You are hereby required to appear on 11-03-2024 either in person or through an advocate before the Hon'ble I Addl. District Judge, Warangal at 10.30 AM. If you fail to appear on 11-03-2024 the matter will be decided as per the documents presented before the Hon'ble Court.
// BY ORDER OF THE COURT //
P.V. VIDYADHAR RAJ
Advocate,
Hanumakonda.

IN THE COURT OF THE HON'BLE VI ADDL DISTRICT JUDGE, AT : VIKARABAD
O.S.No. 19 of 2013

BETWEEN:-
Mohammed Muqthar and others ....Plaintiffs
And
Dr. Sulochana Devi (Died per L.Rs.) and others .. Defendants
To
Smt. Rupamani, D/o. late Pandurangam. Aged: Major, Occ: Housewife, R/o.Plot No.44, GTS Nagar, Near A.G. Colony, Hyd ....Defendant No.18
Please take notice that the above named Plaintiffs filed the above suit seeking Declaration of Title and for Perpetual Injunction against the Defendants in respect of the suit schedule property and the above case is posted to 26-02-2024 at 10.30 a.m. before the above said Hon'ble Court for your appearance. You are required to appear in the above case on the above said date and time before the above said Hon'ble Court either in person or through Advocate. If you failed to appear in the above case on the above said date and time, the matter will be decided on merits in your absence.
//BY ORDER OF THE COURT//
DEEKONDA RAVINDER
Advocate
Flat No. 104, First Floor, Lorven Complex, Chaitanyapuri, DSNR, Hyderabad - 60.
Phone No. 9848041225

IN THE COURT OF THE HON-BLE XVII SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
E.P.No. 135 of 2023
IN
O.S No 2149 OF 2009

BETWEEN:
P. Laxman Rao ... Decree-Holder
AND
Y. Chandrasekhar and another ....Judgment-Debtor
To the Public at large
Notice is hereby given to the general public that the attached immovable property the portion of House No. 1/1-30/1/D, Edi Bazaar, Hyderabad will be sold in public auction by the Court Bailiff of the above said Honorable court on 28-03-2024 at 2.30PM in the court hall of the Hon'ble XVII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, HYDERABAD.

SCHEDULE OF PROPERTY

All that the portion of House No. 17-1-30/1/D, Edi Bazaar, Hyderabad admeasuring 43.47 Sq. Yards or 36.34 Sq. Mts bounded by:North: Portion of House
South: House of Somaiah
East: 60' wide Road
West: Portion of House
The terms and conditions with regard to the above said public auction may be ascertain from the Bailiff of the Court.
// BY ORDER OF THE COURT //
S. AMARENDER REDDY
ADVOCATE
#H. No. 4-9-776/AR/P9, Plot. No.9, Road No.1, Anjali Residency, Bagh Hayath Nagar, Near Veeranna Gutta, Hayath Nagar, R.R. Dist. 501505
Cell No: 9849418837

IN THE COURT OF THE DISTRICT CONSUMER COMMISSION-I , AT : HYDERABAD
C.C.613 OF 2023

Between :
Talluri Prasuna
W/o. Late Mangam Manikya Rao, aged about 42 years,Occ: Employee,Resident of Flat No.F-2, Kasu Apartments, Near Bowenpally Bus Stand, Bowenpally,VTC, Tirumalagiri, Bowenpally,Hyderabad, Telangana State - 500011. .... Complainant
AND
The Managing Director, Fortune 99 Homes, .Flat No.102, 202 & 302, Cyber Heights Lane, Road No.2, Beside NTR Trust, Banjara Hills,Hyderabad, Telangana, 500034. ...... Opposite Party
Take notice that my client Talluri Prasuna filed a Consumer Complaint vide C.C.613/2023 against The Managing Director, Fortune 99 Homes, in the Court of District Consumer Commission I at Nampally, Hyderabad in which a Notice is already sent to you through Registered Post with Ack. Due as per the orders of the District Consumer Commission I at Chandravihar, Gandhi Bhavan, Hyderabad and the same is returned unserved . Hence this Hon'ble Commission ordered for Paper Publication. Since the above case is posted on 06-03-2024, you are hereby ordered to appear before the above said Commission by 10:30 AM on 06-03-2024 without fail, lest the District Consumer Commission - I may take any of the decision against you.
//By order of the Hon'ble Court//
(D. SHAILAJA)
Advocate
ASN MURTY ADV.OFFICE
Opp.Mamata Estates Bldg
Advocates High Court of Telangana Allwyn X Roads
Miyapur, Hyderabad-49
Cell No: 9347037605

IN THE COURT OF THE HON'BLE II SPCIAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS FOR TRIAL OF CASES UNDER TELANGANA PROHIBITION& EXCISE ACT CUM-III ADDL.JUNIOR CIVIL JUDGE AT: SANGAREDDY, SANGAREDDY DIST
O.S.NO.1413 OF 2022

BETWEEN:
Smt.Rajamani & another ....Plaintiffs
AND
Thigula Narsimulu & others ....Defendants
To,
Sri.Gottimukkula Yadava Rao S/o. G.Bheema Rao, Aged about: 43 years, Occ: Business, R/o.H.No.2-22-88/3, Patelkunta park, Near Montessari school, Kukatpally, Hyderabad-500072.
Sri.Gade Bala Prathap Reddy, S/o. G.Solomon Reddy, Aged about: 58 years, Occ: Business, R/o.H.No.2-22-153/1/1, Plot No.78,Subhodaya colony, Kukatpally, Hyderabad.
Take notice that the above said O.S.No.1413 of 2022 for Partition and Separate Possession and the same was posted **on 21-02-2024** for appearance **at 10.30 AM** before the Hon'ble II SPCIAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS For Trial of Cases under Telangana Prohibition & Excise Act Cum-III Addl.Junior Civil Judge, AT:SANGAREDDY, SANGAREDDY DIST.
(BY ORDER OF THE COURT)
P.CHENCHURAMAIAH
ADVOCATE
Office:G-1, Behind Sri Krishna Grand Hotel Balaji Nagar, Road-2, Near Miyapur Road, Hyd-500 049.
Cell: 9391359017, 7095683481

BEFORE THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION:: AT: HYDERABAD
F.A.No. 474 of 2023

BETWEEN:
The Director/MD, Tabla Restaurant (Sri Sai Narayana Hotels) ...Appellant/ Opp. Party No. 1
AND
Smt.M.Vijaya Lakshmi & Anor ...Respondents /Complainant/ Opp.Party No.2
To
MD/Director, Tabla Restaurant, Head Office, 5th Floor, Road No. 1, Next to Care Hospital, Prem Nagar, Banjara Hills. Hyderabad - 500 034, Mobile 09866667706. (Respondent No.2)
Take notice that FA No.474 of 2023 on the file of the Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission, Hyderabad stands for your appearance **on 22.02.2024.** You are requested to enter appearance either in person or through an advocate **at 10:30 A.M on 22.02.2024** before Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission. Eruvaka Bhavan, Khairatabad, Hyderabad, failing which take notice that the Hon'ble Commission may dispose of the Appeal without any further notice to you.
(BY THE ORDERS OF THE HON'BLE STATE COMMISSION)
V.GOURI SANKARA RAO.
ADVOCATE
Villa No.4, Panchavati, H.No.8-2-293/15/8/4, Road No.14, Bajara Hills, Hyderabad-500 034.
Mobile: 9440960339,

IN COURT OF THE HON'BLE VII ADDL. SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
I.A.NO.831 OF 2022
IN
O.S.NO. 1674 OF 2020

BETWEEN:
R.Sri Gopal ...Petitioner/Plaintiff
AND
R.Manik Rao & Others ...Respondents/Defendants

NOTICE

To,
1.Smt.R.Suvarna, W/o.Late R.Jagadish,
2.R.Shiva Prasad, S/o.Late R.Jagadish
3.R.Sravani, D/o.Late R.Jagadish, Above No.1,2,3 are R/o.H.No.30-1252, Near Hunuman Temple, Vinayak Nagar, Neredment, Hyderabad-500056.
...Respondents/ Proposed Defendants No. 8 to 10
Please take notice in the above case you are above No.1,2,3 are legal heirs are Late R.Jagadish who is Defendant No.3 in the above suit during the pendency of the suit the said R.Jagadish was died as such the plaintiff filed a petition under Order-XXII, Rule-4(1) R/W Sec.-151 C.P.C. to brought the LR's of the Defendant No.3 i.e. R. Jagadish and as such this Hon'ble Court issue notices to you but no notice was served on you and as the result of which the Hon'ble Court ordered Notice through Paper Publication and as such the plaintiff issued Paper Publication and the suit is posted **to 27-02-2024** for your appearance and you may appear before the Hon'ble Court **At.10.30 A.M** either in person or through an advocate, failing which the matter may be decided in you absence. Hence this Notice.
//BY ORDER OF THE COURT//
P.VENKATACHARY,
ADVOCATE
Plot No.50, Road No.2
Chithraseema Colony,
Vanastalipuram, HYD-70.
Cell No. 9704482581

IN THE COURT OF THE HON'BLE FAMILY COURT JUDGE PRINCIPAL AT: SECUNDRABAD
F.C.O.P.NO.51 OF 2023

BETWEEN:
Smt.Kimsaram Mamatha W/o. B.Gopal Aged about: 33 years, Occ: House wife R/o.H.No 6-9, Gandhi colony, Picket, Secunderabad. - 500 009. ...Petitioner
AND
B.Gopal S/o.B.Laxman Aged about: 35 years, Occ: Pvt.,Service, R/o:537, Ekalavvya Nagar, Malkajgiri, Hydrabad.-47.
Cell No. 996392140 ...Respondent
Please take notice the above petitioner have filed the above F.C.O.P. No.51/2023. for dissolution of her marriage (Divorce), before Hon'ble family court Secundrabad and the above case is posted **on 7-3-20234** for your appearance. You may appear **at 10.30 AM** before this Hon'ble Court personally or through your counsel. In case if you fail to appear the matte will be decided in your absence.
(BY ORDER OF THE HON'BLE COURT)
JAHANGEER P
N.C.Keerthi, B.Sanjeev Kumar. Adovcates,
#9-2-740, Flat No.4 Behind Manoher Talkies Rezimental Bazar-Secundrabad- 500025
Cell No:9848124532.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE SANGA REDDY DISTRICT AT: SANGA REDDY
G.W.O.P.No. 6 of 2024

Between:-
Agani Srinivas & another ....Petitioners
Vs
All Concerned ..Respondents
To
All concerned
The petitioner above named Mr. Agani Srinivas filed the above petition being natural guardian of his minor son Agani Sushanth, for appointment him as guardian of his minor son and for grant of alienation permission on the minor son property bearing old dilapidated house No.1-6 in Plot No.15 in Sy.No.249 of Kollur village, R.C.Puram Mandal, Sanga Reddy district and the said case stands posted to 29-02-2024 calling for objections if any from public in general or all concerned and Hon'ble Court of Prl. District Judge Sanga Reddy district ordered for publication in Daily News Paper.
Therefore all concerned hereby informed that if any body having any objections for the above claim of Agani Srinivas may make it to be convenient to present on 29-02-2024 at 10.30 A.M. before the Hon'ble Prl. District Judge at Sanga Reddy with your objections if any either in person or through an Advocate. Failing which the matter will be heard ex-parte and decided as per Law. Hence this notice.
(BY ORDER OF THE COURT)
M.Vittal
Advocate
Flat No. 102, Aditya Silicon Heights, Tellapur, R.C.Puram Mandal, Sanga Reddy dist.
Ph.No.9848110808

IN COURT OF THE HON'BLE VII ADDL. SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
I.A.NO.830 OF 2022
IN
O.S.NO.1674 OF 2020

BETWEEN:
R.Sri.Gopal ...Petitioner/Plaintiff
AND
R.Manik Rao & Others ...Respondents/Defendants

NOTICE

To,
1.Smt.R.Suvarna, W/o.Late R.Jagadish,
2.R.Shiva Prasad, S/o.Late R.Jagadish,
3.R.Sravani, D/o.Late R.Jagadish Above No.1,2,3 are R/o.H.No.30-1 252, Near Hunuman Temple, Vinayak Nagar, Neredment, Hyderabad-500056.
...Respondents/ Proposed Defendants No. 8 to 10
Please take notice in the above case you are above No.1,2,3 are legal heirs are Late R.Jagadish who is Defendant No.3 in the above suit during the pendency of the suit the said R.Jagadish was died as such the plaintiff filed a petition under Order- XXII, Rule-4(5) R/W Sec.-151 C.P.C. to Set aside the abetment to bring the proposed defendants No.8 to 10 of the LR's of Defendant No.3 i.e. R.Jagadish and as such this Hon'ble Court issue notices to you but no notice was served on you and as the result of which the Hon'ble Court ordered Notice through Paper Publication and as such the plaintiff issued Paper Publication and the suit is posted **to 27-02-2024** for your appearance and you may appear before the Hon'ble Court **At. 10.30 A.M** either in person or through an advocate, failing which the matter may be decided in you absence. Hence this Notice.
//BY ORDER OF THE COURT//
P.VENKATACHARY,
ADVOCATE
Plot No.50, Road No.2
Chithraseema Colony,
Vanastali puram, HYD-70.
Cell No.9704482581

LOSS OF DOCUMENTS

This is to inform general public that Smt. K. Kalpana, W/o. Seri K. Vachaspat, aged about 63 years, Occ: Housewife, R/o. Flat No. 203, Chandra Apartments, SBI Colony, Gandhi Nagar, Hyderabad – 500080 had availed a vehicle loan on 14.11.2005 vide Loan Account No. CONVL/20050012 with Union Bank of India (formerly Andhra Bank), Ashok Nagar Branch, Hyderabad and deposited Original Sale Deed Document No. 664 of 2000 dated 22.03.2000, registered with SRO Chikkadpally, pertaining to Flat No. 203 having plinth area of 674 sq. feet, consisting of two bedrooms, on II floor of the Premises of 1-3-183/40/70, situated at SBI Colony, New Bakaram, Gandhi Nagar, Hyderabad towards security of the aforesaid loan account. The said loan account was closed on 12.08.2009, however as per records, Smt. K. Kalpana had not collected the said document from the Union Bank of India (formerly Andhra Bank), Ashok Nagar Branch, Hyderabad and first approached the Bank on 23.02.2023 seeking release of the aforesaid document. The Bank had undertaken reasonable search but could not trace the said document and the same is misplaced/untraceable.It is therefore informed to the general public that if any person finds Original Sale Deed Document No. 664 of 2000 dated 22.03.2000, registered with SRO Chikkadpally, please send / contact me at by address given below.
The Chief Manager,
Union Bank of India, Ashoknagar Branch, # 1-10-233A, Sai Lakshmi Residency, Street No. 6, Ashok Nagar Colony, Hyderabad – 500020 PH: 7280023109

IN THE COURT OF THE HON'BLE VII JUNTOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT : HYDERABAD
O.S.No.2239 of 2019

Between:
Canara Bank, Ashok Nagar Branch, Hyderabad ....Plaintiff
And
Smt. Bhaki Shoba ....Defendant
To,
Smt Bhaki Shoba w/o B.Yadagiri, aged about 39 years, Occ Business, R/O 2-3-528/A, Ballakunta, Besides Fever Hospital, Hyderabad-500049.
PH NO: 8187837234.
Take notice that the above named plaintiffs have instituted the above suit against you for recovery of Rs.1,10,596/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 28th February, 2024, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.
//By Order of the Court//
N. Venugopala Rao
Advocate
1-2-234/2/1,PLOT NO 2/F, ROAD NO.4 SRL COLONY, KOTHAPET, HYDERABAD
PH:98492 64568

IN THE COURT OF THE HON'BLE XVII ADDL. SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD
I.A.NO.1222 OF 2023
in
O.S.NO. 263 OF 2022
and
I.A.NO. 1223 OF 2023
in
O.S.NO. 263 OF 2022
and
I.A.NO. 1224 OF 2023
in
O.S.NO. 263 OF 2022
and
I.A.NO. 1225 OF 2023
in
I.A.NO. 181 OF 2022
in
O.S.NO. 263 OF 2022
and
I.A.NO.1271 OF 2023
in
I.A.NO.181 OF 2023
in
O.S.NO. 263 OF 2022

Between :
Rajnender singh @ Rohit Singh & others ...Plaintiffs
AND
Heera lal and others ...Defendants
To,
14.Smt. Sumithra Bal W/o. Late. Ramlal @ G. Ramlal, Aged about : 57 years, Occ: Household,
15. Smt. Manju D/o. Late. Ramlal @ G Ramlal, Aged about : 39 years, Occ: House hold,
16. Smt. Mamtha D/o. Late. Ramlal, @ G Ramlal, Aged about : 36 years, Occ: Household,
17. Manoj Singh S/o. Late Ramlal @ G.Ramlal, Aged about : 29 years, Occ: Private Employee,
14 to 17 are R/o. H.No. 113-3-506/412, Near Sona Hotel, Karwan, Hyderabad.
..... Respondents/Proposed Defendants No.14 to 17
Please take notice that the above named Plaintiffs have filed the above suit against Heera lal & others for partition and during the Pendicy of the suit Ramlal died and therafter the Plaintiffs have filed I.A. No.1222 of 2023 and I.A. No.1223 of 2023 & I.A.No.1224 of 2023 & I.A.No.1225 of 2023 in I.A.No.181 of 2022 & I.A. No.1226 of 2023 in I.A.181 of 2022 & I.A.No.1271 of 2023 in I.A.181 of 2022 in OS.No.263 of 2022 to bring all of you as legal heirs of Deases Ramlal and you are intentionally and deliberately avoiding to receive summons send from this court and as such the Hon'ble Court was pleased to order paper publication against you and the above case is posted to 4-03-2024 for your appearance kindly appear before the above court on the above said date at 10.30 A.M. by person or through a pleader failing which the Hon'ble Court will decide the matter on merits.
//BY ORDER OF THE COURT//
M/S. S.A. CHANDRA SHEKAR
T. Abhishek Singh
Advocates & Associates
14-10-151,
Lower Dhoolpet,
Hyderabad
Cell : 9391301466
6303937822


ఘనంగా వసంత పంచమి వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

129 సూరారం డివిజన్, విశ్వకర్మ కాలనీలోని " స్ప్రింగ్ హిల్స్ మొంటెస్సోరీ " పాఠశాలలో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అక్షరాభ్యాస కార్యక్రమానికి వివిధ కాలనీల నుంచి చిన్నారులు వారి తల్లిదండ్రులు హాజరై అక్షరాభ్యాసం చేయించుకున్నారు. అక్షరాభ్యాసం చేయించుకున్న చిన్నారు లకు పలక, బలపం, సరస్వతి దేవి ఫోటో ఉచితంగా అందించారు. అక్షరాభ్యాసంతో పాటు రాబోయే విద్యా సంవత్సరానికి నూతన అడ్మిషన్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు డి.అరుణ మాట్లాడుతూ వసంత పంచమి యొక్క విశిష్టతను తెలియజేశారు. పిల్లలు ఆయురారోగ్యాలతో చక్కటి విద్యా విజ్ఞానాన్ని అభ్యసించాలని అందుకు సరస్వతి మాత అనుగ్రహం పిల్లలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటు న్నాను అన్నారు. ఈరోజు పాఠశాలలో రాబోయే విద్యా సంవత్సరానికి అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు అడ్మిషన్ ఫీజు మినహాయింపు ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ డి.రాందాస్, ఉపాధ్యా యుల బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థకు స్వతంత్ర ప్రతిపత్తి ఉండాలి



- **విశ్రాంత సివిల్ సర్వీస్ అధికారి డాక్టర్ సి.ఉమామహేశ్వర రావు**

నవతెలంగాణ-కల్చరల్

శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయ వ్యవస్థ వలెనే విద్య వ్యవస్థ కూడా స్వతంత్ర ప్రతిపత్తి తో ఉండాలని, భారత దేశంలో స్వాతంత్రం వచ్చిన అనంతరం కూడా బానిస చదువులు కొనసాగుతున్నాయని విశ్రాంత సివిల్ సర్వీస్ అధికారి డాక్టర్ సి.ఉమామహేశ్వర రావు అన్నారు. 36వ జాతీయ పుస్తక ప్రదర్శన లో భాగంగా గద్దర్ ప్రాంగణం లోని రవ్వ శ్రీహరి వేదిక పై తంగేడుకుంట హెబ్బర్ నాగేశ్వరరావు రచించిన విద్యకు విముక్తి సంపుటి సంవిత ప్రకాశన్ ప్రచురణల సంస్థ నిర్వహణలో ఉమా మహేశ్వర రావు ఆవిష్కరించి మాట్లాడారు. మెకాలే 1834లో ప్రవేశ పెట్టిన విద్య విధానం ఇప్పటికీ కొనసాగటం విచాకరమన్నారు ఈ అంశాన్ని నాగేశ్వర రావు కూలం కుషంగా వివరించారని అభినందించారు. విద్య విధానం దేశ మంతా ఒకటి వుండాలని ఆయన చెప్పారు మాతృ భాష ను సంస్కృతం నేర్చుకునేందుకు ఓరియంటల్ కలశాల లు పని ఉండాలని ఇందుకు ప్రజల నుంచి స్పందన కావాలనీ అయన చెప్పారు. సంపుటిని పరిచయం చేసిన అర్.ఎస్.ఎస్. కార్యకర్త భాస్కర్ మాట్లాడుతూ దేశంలో కులం మతం పేరిట వ్యతిరేక భావాలు రెచ్చగొట్టే విధంగా నేడు ప్రయత్నిస్తున్నారని వీరికి గత కాలపు మంచి కనపడటం లేదన్నారు. విద్యకు విముక్తి సంపుటి నేటి విద్యా విధానం కేంద్రం ప్రవేశ పెట్టే విధానం పై ఆలోచన రేకెత్తిస్తుంది అని చెప్పారు

స్ఫూర్తి కళాశాలలో వసంత పంచమి వేడుకలు



నవతెలంగాణ-ఉప్పల్

రామంతాపూర్‌లోని స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం వసంత పంచమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మెన్ రాపర్తి సురేష్‌గౌడ్ హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులం దరూ సరస్వతీదేవి కటాక్షం పొంది, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రత్యేక పూజలు చేసి, శ్లోకాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ, మానస, అబ్బాస్, చంద్రశేఖర్, కృష్ణవేణి పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్

వసంత పంచమి సందర్భంగా చిల్కానగర్ డివిజన్‌లోని ధర్మపురి కాలనీలో శిరిడి సాయిబాబా ఆలయంలోని సరస్వ తీ మాత కు కార్పొ ంటర్ బన్నాల గీతా బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భం గా కార్పొ రేటర్ మాట్లాడుతూ.. సకల విద్యా స్వరూపిణి, పరాశక్తి, జ్ఞానం ప్రధాయిని శ్రీ సరస్వతి దేవి అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రతి ఒక్క రిపై ఉండాలన్నారు. షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ, గణపతి సరస్వతీదేవి హెూమం కనుల పండువగ జరిగిందని తెలిపారు. అనంతరం అధ్యక్షులు మధుకర్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులను కార్పొరేటర్ గీతా ప్రవీణ్ అభినందించారు.శిరిడి సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు మధుకర్ రెడ్డి, వేణుగోపాల్, మాణిక్ ప్రభు, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామ రావు, ప్రకాశం, పద్మ, స్రవంతి, విజలక్ష్మీ, భవానీ, లలిత, స్వర్ణ లత తదితరులున్నారు.



రూ.82 కోట్ల 78 లక్షల వార్షిక బడ్జెట్‌కు 'బడంగ్ పేట్' కౌన్సిల్ ఆమోదం

నవతెలంగాణ-బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో వార్షిక బడ్జెట్ సమావేశం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మేయర్ అధ్యక్షతన జరిగిన ఈ బడ్జెట్ సమావేశంలో అంశాల వారిగా సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను కార్పొరేటర్లు సభ్యులు ఏకాభిప్రాయంతో ఆమోదం తెలుపటం జరిగిందని మేయర్ తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను రూ.82కోట్ల 78 లక్షల రూపాయలతో వార్షిక బడ్జెట్ ను ఆమోదించడం జరిగిందన్నారు. కార్పోరేషన్ పరిధిలో నూతనంగా పెరుగుతున్న కాలనీలు, నివాసాలు ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు డ్రయినేజీ, రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుతుందని అన్నారు. ఎస్ ఎన్ డి పి నిర్మాణాలు అన్ని చోట్ల పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నామని, రానున్న వర్షాకాలనికి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నాలాలను అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ సుమన్ రావు, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు, డీఈఈ జ్యోతి రెడ్డి, ఏఈఈలు బిక్కు నాయక్, వినీల్ గౌడ్, మేనేజర్ నగేష్ బాబు, ఆర్వో చంద్ర శేఖర్ రెడ్డి, అకౌంటెంట్ వనజ, శానిటేషన్ ఇన్సిపెక్టర్ యాదగిరి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బంజారాహిల్స్‌లో 'కాటన్ హౌస్' తొలి బ్రాంచ్



నవతెలంగాణ-బంజారా హిల్స్

దేశంలోనే నాణ్యమైన వస్త్రాలను పంపిణీ చేయాలనే లక్ష్యంతో వినియోగదారుల ప్రశంసలు అందుకోవాలన్న ధృడ సంకల్పంతో 'కాటన్ హౌస్' మొదలైంది. భారతదేశం సుసంపన్నమైన వస్త్ర వారసత్వాన్ని కాపాడాలనే అభిరుచితో స్థాపించబడిన కాటన్ హౌస్ సంస్థ తొలిసారిగా హైదరా బాద్ లో వస్త్రాలను పంపిణీ చేయడానికి సిద్ధమైంది. బెనారసి, కంజీవరం, కోట, చందేరి చీరల యొక్క ఎంపికలను ఈ బ్రాంచ్ ద్వారా వినియోగించనున్నారు.

హైదరాబాద్ నగరంలోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14 లో ఉన్న ఈ తొలి బ్రాంచ్ ను హెచ్ హెచ్ శ్రీ శ్రీ శ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి జీ స్వయంగా ఆవిష్కరించారు. కాగా ఈ కార్యక్రమానికి నిజాం రాజవంశీయుడైన నవాబ్ రౌనాక్ యార్ ఖాన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. 'కాటన్ హౌస్' ఫౌండర్ అరుణ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇక ఈ ప్రారంభోత్సవ వేడుకలో హెచ్ హెచ్ శ్రీ శ్రీ శ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి జీ మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మక కాటన్ హౌస్ తొలి బ్రాంచ్‌ను తన చేతుల మీదుగా ప్రారంభించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఇక్కడి ప్రజలకు శ్రేష్టమైన, నాణ్యమైన వస్త్రాలు కాటన్ హౌస్ ద్వారా అందుతాయని విశ్వసిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా పిలిచినందుకు కాటన్ హౌస్ ఫౌండర్ అరుణ గౌడ్‌కు ధన్యవాదాలు అన్నారు.

కాటన్ హౌస్ ఫౌండర్ అరుణ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలందరికి తక్కువధరలో నాణ్యమైన వస్త్రాలు అందించాలనే లక్ష్యంతో 'కాటన్ హౌస్' మొదలైందని చెప్పారు.. ఆ లక్ష్యంతో ముందుకు సాగుతూ అందరి ప్రసంశలు అందుకోవాలనేదే తమ కోరిక అన్నారు.. హైదరాబాద్ లో తొలి బ్రాంచ్ ప్రారంభోత్సవం కోసం విచ్చేసిన హెచ్ హెచ్ శ్రీ శ్రీ శ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి జీకి ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యాక్రమాన్ని వచ్చి ఆశీర్వదించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు అన్నారు.

ఘనంగా హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థల అధినేత జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-సిటీబ్యూరో

హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థల అధినేత లైన్ పటాన్ ఉమర్ఖాన్ 66వ జన్మదిన సందర్భంగా బుధవారం మధ్యాహ్నం కిల్లర్స్ కళాశాల పాఠశాల కళాశాల, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం కలిసి వేడుకలను కళాశాల ఆవరణలో కనుల పండుగగా చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి దాదాపుగా 1000 మంది భద్ర విద్యార్థులు వారి ఉపాధ్యాయులు సంస్థ శ్రేయోభిలాషులు నాగేశ్వరరావు, చంద్రశేఖర్ రెడ్డి, పాపిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ముగం, వైస్ ప్రిన్సిపాల్ అంజయ్య, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మధు కుమార్, బదుళ్ల పాఠశాల ప్రిన్సిపాల్ సాజిదా ఖానం పాల్గొన్నారు. హెలెన్ కెల్లర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ తులసి లక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖాన్‌ఈ యొక్క పాఠశాల అభివృద్ధి గురించి తన ఉద్యోగాన్ని వదిలారన్నారు. డిగ్రీ కాలేజ్ ను స్థాపించి ఎంతో మందిని ప్రయోజకులు చేశారని చెప్పారు. ఇంకా మున్ముందు ఈ కళాశాలను యూనివర్సిటీ స్థాయికి బదులు అభివృద్ధి కొరకు అంచలంచలుగా పెంచాలని సభాముఖంగా తెలియజేశారు విద్యార్థులు ఉపాధ్యాయులు తమ సంస్థ చైర్మెన్ అయినటువంటి ఖాన్‌కు పుష్పగుచ్చాలతో సతి సమేతంగా సన్మానించారు. తదుపరి విద్యార్థుల చక్కటి నృత్య ప్రదర్శనతో చూపరులకు ఆకట్టుకున్నది తన ఆరవ 66వ జన్మదినాన్ని ఇంత ఘనంగా విద్యార్థులు జరుపుకోవడానికి కారణము విద్యార్థులకు తనపై ఉన్నటువంటి ప్రేమ ఆప్యాయత తాను కృతజ్ఞుడని ఖాన్ తెలిపారు.

తన పుట్టినరోజు సందర్భంగా ఉమర్ ఖాన్ రెండు కాళ్లు లేని ఒక వికలాంగ సోదరునికి చిన్న టీ స్టాల్ మరియు వివిధ వస్తువులు వ్యాపారం చేయాలని అతనికి చాంద్ పాషా అను అతనికి ఒక స్టాల్ ను అందులో వివిధ వస్తువులను సమకూర్చి అందజేయడం లైన్స్ క్లబ్ వారికందరికీ చాలా సంతోషంగా ఉంది అని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ సందర్భంగా ఖాన్ విద్యార్థులకు ఉపాధ్యాయులకు మంచి విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు తమ తండ్రి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఖాన్ ఇద్దరు కుమారులు కుబేదుల్లా ఖాన్ సమీహులా ఖాన్ ఈ మొత్తము ప్రోగ్రాం ని ఆర్గనైజ్ చేయడంతో అందరి మన్ననలను పొందారు





గూడెం బీఆర్‌ఎస్‌కు భారీ షాక్

- పలువురు మున్సిపల్ కౌన్సిలర్స్, నాయకులు కాంగ్రెస్ గూటికి..
- భట్టి సమక్షంలో చేరికలు

నవతెలంగాణ-కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. పలువురు మున్సిపల్ కౌన్సిలర్స్, మహిళా కౌన్సిలర్స్ భర్తలు, నాయకులు బీఆర్‌ఎస్‌కు గుడ్‌బై చెప్పారు. బుధవారం కొత్తగూడెం మున్సిపాలిటీలోని బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన పలువురు వార్డు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్స్, నాయకులు రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి, వైరా ఎమ్మెల్యే మాళోత్ రాం దాస్ నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సమక్షంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరు గత అసెంబ్లీ ఎన్నికల వరకు బీఆర్‌ఎస్ పార్టీలో ఉన్నారు. ఆ పార్టీ గెలుపునకు పనిచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించి అధికారంలోకి రావడం, స్థానికంగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే ఓటమి పాలుకావడంతో వారు తిరిగి గతంలో పనిచేసిన కాంగ్రెస్ గూటికి చేరడం చర్చనీయాంశంగా మారింది.

బైక్‌ను ఢీకొట్టిన కారు.. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మృతి



నవతెలంగాణ-హయత్‌నగర్

హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి కారు బైక్‌ను ఢీకొట్టడంతో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ప్రాణం కోల్పోయారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ దయాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలానికి చెందిన మహమ్మద్ సాదిక్ అలీ(40) చార్మినార్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. మంగళవారం రాత్రి అతను పని ముగించుకుని నారాయణగూడ ఎక్సైజ్ ఎస్ఐ ఖాజావలీ మొయినుద్దీన్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై ఎల్బీనగర్ నుంచి మలక్‌పేట్ వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎల్బీనగర్‌లో ఉన్న ప్రభుత్వ పెట్రోల్ బంక్ వద్ద ఎదురుగా కారు రాంగ్ రూట్‌లో వచ్చి వారి బైక్‌ను ఢీకొట్టింది. దాంతో సాదిక్ అలీకి తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. ఖాజావలీ మొయినుద్దీన్ ఎల్బీనగర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కారు నడిపిన అరవింద్ అనే వ్యక్తికి సైతం తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాప్రతినిధులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- బాధ్యులైన పోలీసు అధికారులను మండలికి పిలవాలి
- బీఆర్‌ఎస్ సభ్యుడు తాతా మధు పిటిషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నల్లగొండలో బహిరంగ సభ సందర్భంగా తమ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రయాణిస్తున్న బస్సుపై ఎన్ఎస్‌యూఐకి చెందిన వారు కోడి గుడ్లు, రాళ్లతో దాడి చేయడాన్ని బీఆర్‌ఎస్ సభ్యులు తాతా మధు ఖండించారు. రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బుధవారం శాసనమండలిలో ఆయన ఈ అంశంపై పిటిషన్ ఇచ్చారు. ఈ ఘటనలో తమ పార్టీ ప్రజాప్రతినిధులు భయభ్రాంతులకు గురయ్యారని చెప్పారు. నల్లగొండలో పది, పదిహేను నిమిషాల వరకు ఏం జరుగుతుందో అర్థం కాలేదన్నారు. శాంతిభద్రతలను కాపాడ్డంలో అక్కడున్న పోలీసు అధికారులు విఫలమయ్యారని అన్నారు. అల్లరి మూకలను అరికట్టలేదని చెప్పారు. ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలిగిందన్నారు. తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన పోలీసు అధికారులను శాసనమండలికి పిలిచి మందలించాలని కోరారు. ఇది బీఆర్‌ఎస్ సభ్యులపై దాడి కాదనీ, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని ఆయన అభివర్ణించారు.

ప్రివిలేజ్ కమిటీకి అప్పగించాం : గుత్తా


నల్లగొండలో సభకు వెళ్తున్న బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులపై దాడి జరిగిన ఘటనపై తనకు ఫిర్యాదు అందిందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చెప్పారు. ఆ అంశాన్ని ప్రివిలేజ్ కమిటీకి అప్పగించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు దీన్ని పరిశీలించాలని కోరారు.

స్థానిక విక్రేతల స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని వేడుక చేస్తున్న ఫ్లిప్‌కార్ట్

నవతెలంగాణ : ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న ఇ-కామర్స్ వాతావరణంలో, ఫ్లిప్‌కార్ట్ ఒక మార్గదర్శక శక్తిగా నిలుస్తుంది, స్థానిక ఉత్పత్తుల యొక్క గొప్పతనాన్ని జాతీయ మార్కెట్స్ కు తీసుకురావటం ద్వారా భారతదేశంలోని శక్తివంతమైన దక్షిణ ప్రాంతానికి చురుకుగా సహకరిస్తుంది. ఈ ప్రాంతం యొక్క విభిన్న సంస్కృతి మరియు విలక్షణమైన ఉత్పత్తులపై లోతైన అవగాహనను ప్రదర్శిస్తూ, ఫ్లిప్‌కార్ట్ ఎక్కువ మంది ఇష్టపడే ఆన్లైన్ షాపింగ్ ప్లాట్ఫారమ్గా తమ స్థానాన్ని పటిష్టం చేసుకోవడమే కాకుండా స్థానిక అమ్మకందారులను బలోపేతం చేయడంలో మరియు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలను ఉత్తేజపరచడంలో కూడా ముఖ్యమైన పాత్ర పోషించింది. స్థిరత్వం, ఆవిష్కరణ మరియు నాణ్యత పట్ల నిబద్ధతను ప్రతిధ్వనించే ప్రయాణాన్ని ప్రారంభించి, ఫ్లిప్‌కార్ట్ ప్లాట్ఫారమ్లో దక్షిణ భారత ప్రాంతానికి చెందిన విక్రేతలు విజయానికి సంబంధించిన అద్భుతమైన కథనాన్ని అల్లారు. కర్నాటక, కేరళ మరియు తెలంగాణ వంటి విభిన్న రాష్ట్రాల నుండి వచ్చిన ఈ ఔత్సాహిక వ్యక్తులు ప్రత్యేకమైన వ్యాపార సాధనల ద్వారా తమ ఆశయాలను సాధించుకునే మార్గాన్ని రూపొందించారు. వారి కథలు దక్షిణాది వ్యవస్థాపక స్ఫూర్తి యొక్క సారాంశాన్ని కలిగి ఉంటాయి.

ఇనార్బిట్మాల్ సైబరాబాద్లో నెలరోజుల క్రాస్‌వర్డ్ బుక్ ఫెయిర్

నవతెలంగాణ-హైదరాబాద్: పుస్తక ప్రియులారా, సైబరాబాద్ ఇనార్బిట్ మాల్లో 9ఫిబ్రవరి 2024 నుండి 9 మార్చి 2024 వరకు పుస్తకాలతో నెల రోజుల పాటు ప్రేమాయణం సాగించవచ్చు. సాహిత్య స్వర్గధామంగా మాల్ రూపాంతరం చెందుతున్నందున పాఠకులను స్వాగతించడానికి క్రాస్‌వర్డ్ సిద్ధంగా ఉంది. అది ఫిక్షన్ అయినా లేదా నాన్ ఫిక్షన్ అయినా, ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి ఉంటుంది. ఈ జాతర ఆసక్తిగల పాఠకులను మాత్రమే కాకుండా ప్రారంభకులను కూడా ఆకర్షించి, వారిని నడిచే గ్రంథాలయాలుగా మారుస్తుంది. విస్తృతమైన పుస్తకాల సేకరణకు మించి, ఈ క్రాస్‌వర్డ్ ఫెయిర్ మార్చి 9 వరకు ప్రతి వారాంతంలో జరిగే కార్యకలాపాలతో అదనపు ఉత్సాహాన్ని ఇస్తుంది. శనివారాల్లో, సందర్శకులు, జూనియర్ సందర్శకులు కథ చెప్పే ప్రపంచంలో మునిగిపోతారు. డీఐవై క్రాఫ్ట్ సెషన్లలో పాల్గొనవచ్చు.





నిమ్స్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

నిమ్స్ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. ఈనెల జరగనున్న 16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. బుధవారం హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిమ్స్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేసి వారికి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు గ్రాట్యుటీ సౌకర్యం కల్పించాలన్నారు. 16న ఇందిరాపార్క్ వద్ద జరగనున్న మహాధర్నాలో నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు బీజేపీ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. విదేశాల్లో ఉన్న నల్ల డబ్బు తీసుకొచ్చి ఒక్కొక్కరి అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తామన్న వాగ్దానం ఏమైందని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు చేసిన పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయలేదని చెప్పారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్, నిమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు ఎం.వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఇ.నరసింహులు, జాయింట్ సెక్రటరీ వెంకటేష్, నిమ్స్ సీఐటీయూ, యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

కంపచెట్లలో పసికందు లభ్యం

సూర్యాపేట ఏరియాస్పత్రిలో చికిత్స

నవతెలంగాణ-మఠంపల్లి

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని సుల్తాన్‌పూర్‌తండాలో గుర్తు తెలియని వ్యక్తులు పసికందును కండ్లు తెరవకముందే కంపచెట్ల మధ్య వదిలేశారు. పసికందు ఏడుపు విని స్థానికులు గుర్తించి అంగన్వాడి టీచర్ ఉమా, ఆశావర్కర్ శాంతికి తెలియజేశారు. వారు ఐసీడీఎస్ అధికారులకు విషయం చెప్పగా.. జిల్లా వెల్ఫేర్ అధికారి సాయి, హెల్ప్‌లైన్ అధికారి వంశీ వచ్చి పసికందును సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి చికిత్స అందించారు. ఈ ఘటనపై సీడీపీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ.. కంప చెట్లలో వదిలేయడం వల్ల పసికందుకు ముండ్లు కుచ్చుకున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఆరోగ్యంగా ఉందని వైద్యులు తెలిపారన్నారు.

గ్రామీణ బంద్‌కు సన్నద్ధమవుతున్న కార్మిక వర్గం



- ర్యాలీలు, సన్నాహక సమావేశాలు
- 16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్

నవతెలంగాణ- విలేకరులు

ఈనెల 16న జరగనున్న దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ బంద్‌కు కార్మికులు, కర్షకులు, ప్రజలు సన్నద్ధమ వుతున్నారు. బుధవారం జిల్లా, మండ ల కేంద్రాల్లో సమ్మె సన్నాహకంగా ర్యాలీలు, సమావేశాలు జరిగాయి. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరు రాములు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వంగూరు రాములు మాట్లాడుతూ.. గత తెలంగాణ ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు నిధులను దుర్వినియోగం చేసిం దని ఆరోపించారు. అనుభవం లేని కార్మిక మంత్రిని నియమించి కార్మికుల కు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. అలాగే, కేంద్రంలోని ప్రజా, కార్మిక వ్యతిరేక బీజేపీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా 16న జరగనున్న సమ్మెలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.కోటంరాజు, ఐఎఫ్‌టీయూ సెంట్రింగ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు. సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో వాస్తు మార్బుల్స్ కంపెనీ హమాలీ గేట్ మీటింగ్ బైరాములగూడలో సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ సమ్మె వివరా లు వెల్లడిం చారు. ఉప్పల్ పారిశ్రామిక వాడలో సీఐటీయూ, బీఆర్‌టీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఢిల్లీలో రైతులపై జరిగిన దాడిని ఖండిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యం లో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. టేకులపల్లిలో ఎస్‌కే ఎం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాల యం ఎదుట నిరసన తెలిపారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వ హించారు. కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన బైక్ ర్యాలీని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్‌కుమార్ మాట్లాడారు.

సబ్ స్టేషన్‌లో ఆపరేటర్ దారుణ హత్య

భూతగాదాలపై అనుమానం

- ఘటనాస్థలాన్ని సందర్శించిన మెదక్ డీఎస్పీ ఫణిందర్, సీఐ కేశవులు



నవతెలంగాణ- కొల్చారం

మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతిరెడ్డిపల్లి విద్యుత్తు సబ్ స్టేషన్‌లో విద్యుత్ ఆపరేటర్ మంగళవారం రాత్రి హత్యకు గురయ్యాడు. వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన తట్కూరి నరేష్(35) సబ్ స్టేషన్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. తలపై, మెడపై పదునైన ఆయుధాలతో దాడి చేయడంతో నరేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. విద్యుత్ ఉపకేంద్రం గ్రామాలకు దూరంగా ఉండటంతో విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉప్పు లింగాపూర్ గ్రామంలో నరేష్‌కు కొంతకాలంగా భూతగాదాలు ఉన్నట్టు తెలిసింది. ఆ తగాదాల కారణంగానే నరేష్‌ను ఎవరైనా చంపి ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఉదయం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ రమేష్ అటువైపుగా వెళ్తూ సబ్ స్టేషన్‌లో ఎవరు కనిపించకపోవడంతో లోపలికెళ్లాడు. నరేష్ రక్తపు మడుగులో విగతజీవిగా కనిపించాడు. వెంటనే ఈ విషయాన్ని కొల్చారం పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు.

పోలీసు జాగిలాలను తెప్పించి ఘటనస్థలాన్ని పరిశీలించగా.. జాగిలం కొంగోడు వైపు కొద్ది దూరం వెళ్లి ఆగిపోయింది. సంఘటన స్థలాన్ని మెదక్ డీఎస్పీ ఫణిందర్, మెదక్ రూరల్ సీఐ కేశవులు, కొల్చారం ఎస్ఐ మొహమ్మద్ గౌస్ పరిశీలించారు. సీఐ కేశవులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేణుకకు కలిసొచ్చిన సీనియార్టీ..సిన్సియార్టీ

రాజ్యసభకు ఎంపిక



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో రాజ్యసభ కాంగ్రెస్ అభ్యర్థిగా కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి పేరు ఖరారైంది. ఆమెతో పాటు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి అంజన్ కుమార్ యాదవ్ కుమారుడు అనిల్‌కుమార్ యాదవ్‌ను తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థులుగా ఏఐసీసీ బుధవారం ప్రకటించింది. బీఆర్‌ఎస్ పార్టీ నుంచి వద్దిరాజు రవిచంద్రకు మరోసారి అవకాశం దక్కింది. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 స్థానాలకు గాను 16 సీట్లను దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలు రచిస్తోంది. దీనిలో ఖమ్మం కీలకమైన సీటు కావడంతో ఇక్కడున్న సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ అధిష్టానం రాజ్యసభకు రేణుకాచౌదరిని అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలను దృష్టిలో పెట్టుకుని బీఆర్‌ఎస్ పార్టీ వద్దిరాజును ఎంపిక చేసి ఉండొచ్చని రాజకీయ వర్గాలు అంటున్నాయి. కాంగ్రెస్ పార్టీలో రేణుకాచౌదరితో పాటు రాజ్యసభ అభ్యర్థిత్వం కోసం పలువురు సీనియర్లు పోటీ పడ్డారు. ఒక దశలో కాంగ్రెస్ జాతీయ నాయకురాలు సోనియాగాంధీ సైతం తెలంగాణ నుంచి రాజ్యసభ లేదా లోక్‌సభకు పోటీ చేయాలనే డిమాండ్ ముందుకొచ్చింది. సీనియర్ నేతలు రేణుకాచౌదరి, మాజీ మంత్రులు జానారెడ్డి, చిన్నారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు పేర్లు ప్రముఖంగా వినిపించాయి. కాంగ్రెస్ అధిష్టానం సీనియార్టీతో పాటు పార్టీకి విధేయురాలిగా ఉంటూ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పదికి తొమ్మిది స్థానాలు దక్కేందుకు తోడ్పడిన రేణుకాపై విశ్వాసం ఉంచినట్టు తెలుస్తోంది. రేణుకాచౌదరి గతంలోనే ఉభయ సభలకు ప్రాతినిధ్యం వహించారు. కేంద్ర మంత్రిగానూ పనిచేసిన అనుభవం ఆమెకు ఉంది. రేణుకా 2012 నుంచి 2018 వరకు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. 1999, 2004 లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం నుంచి గెలిచారు. ఆ తర్వాత 2009, 2018 ఎన్నికల్లో ఓడిపోయారు. రాజకీయంగా అనేక ఒడిదుడుకులు ఎదురైనా రేణుకాచౌదరి మాత్రం 'ఫైర్‌బ్రాండ్'గా తన ప్రత్యేకతను నిలుపుకుంటున్నారు.

బీపీఎల్ మహిళలకే ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి

- మండలిలో ఏవీఎన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దారిద్ర్య రేఖకు దిగువన (బీపీఎల్) కింద ఉన్న మహిళలకే ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని బీజేపీ సభ్యుడు ఏవీఎన్ రెడ్డి చెప్పారు. బుధవారం శాసనమండలిలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పన్ను కట్టే స్తోమత ఉన్న వారికి ఉచిత ప్రయాణాన్ని ఎందుకు వర్తింపచేస్తున్నారని ప్రశ్నించారు. విద్యార్థులకు ఇస్తున్నట్టుగా బీపీఎల్ కింద ఉన్న మహిళలకు బస్సుపాస్ ఇవ్వాలని సూచించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని సోలార్ పవర్ అందిస్తే శాశ్వత పరిష్కారమవుతుందని కోరారు. మండలానికో అంతర్జాతీయ పాఠశాల కాకుండా రెండు, మూడు ప్రభుత్వ పాఠశాలలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. మండలాల్లోని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. 317 జీవో అశాస్త్రీయమనీ, స్థానికత ఆధారంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు తేవాలని సూచించారు.

స్పౌజ్, నాన్ స్పౌజ్ టీచర్లు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఖాళీలు లేకుంటే సూపర్ న్యూమరరీ పోస్టులను సృష్టించాలని కోరారు. సాగు భూములకే రైతుబంధు వర్తింపచేస్తామన్నారనీ, వాటిని ఎలా గుర్తిస్తారని ప్రశ్నించారు. కౌలు రైతులకు భూయజమాని ఒప్పంద పత్రం ఇస్తారా?అని అడిగారు. అలాంటప్పుడు వారిని ఎలా గుర్తిస్తారని అన్నారు. విద్యాభివృద్ధికి ఈ బడ్జెట్ కేటాయింపులు సరిపోవని చెప్పారు. ఏడేండ్లుగా డీఎస్సీ లేదనీ, ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీ పోస్టులున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.40 వేల కోట్లు పెండింగ్ బిల్లులున్నాయనీ, ఆరు పథకాల అమలుకు రూ.53 వేల కోట్లు కేటాయించారని చెప్పారు. ఆ నిధులను ఎలా సర్దుబాటు చేస్తారని ప్రశ్నించారు.

విద్యావ్యవస్థను నాశనం చేసిన బీఆర్‌ఎస్ : బల్మూరి వెంకట్

విద్యావ్యవస్థను పదేండ్లపాటు బీఆర్‌ఎస్ ప్రభుత్వం నాశనం చేసిందని కాంగ్రెస్ సభ్యుడు బల్మూరి వెంకట్ విమర్శించారు. ఫీజురీయింబర్స్‌మెంట్‌ను గాలికొదిలేశారని చెప్పారు. తద్వారా విద్యార్థులు, తల్లిదండ్రుల ఆశలను అడియాసలు చేసిందన్నారు. తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్‌గా చేస్తామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. విద్యారంగానికి రూ.21,389 కోట్లు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు రూ.500 కోట్లు, వర్సిటీల్లో సదుపాయాలకు రూ.500 కోట్లు కేటాయించిందని చెప్పారు.

వక్ఫ్ భూములు కాపాడండి : అక్బరుద్దీన్ ఒవైసీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో అన్యాక్రాంతమైన వక్ఫ్‌భూముల్ని స్వాధీనం చేసుకోవాలని ఎంఐఎం శాసనసభాపక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. 20 ఏండ్లుగా తాను ఇదే అంశంపై మొత్తుకుంటున్నా, ఒక్క అడుగు కూడా ముందుకు పడట్లేదని చెప్పారు. బుధవారం రాష్ట్ర శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం దీనిపై సీబీసీఐడీ విచారణకు ఆదేశించిందనీ, అది ఎటుపోయిందో అర్థంకావట్లేదన్నారు. రంజాన్ మాసం దగ్గరకు వస్తున్నా, మశీదులు, మదర్సాలు, ఛిల్లాలు, దర్గాల్లో సౌకర్యాల కల్పన ఇంకా ప్రారంభంకాలేదన్నారు. ప్రభుత్వం తక్షణం నిధులు విడుదల చేసి, ఏర్పాట్లు చేయాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో కళాశాలల యాజమాన్యాలకు ప్రభుత్వం చెల్లించకపోవడంతో, విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చేందుకు వారు అంగీకరించట్లేదనీ, దీనివల్ల చదువు పూర్తయినా ఉద్యోగాలు, ఉన్నత చదువులకు వెళ్లలేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని వివరించారు. సర్టిఫికెట్లు నిలిపివేయవద్దని ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కళాశాలల్లోని కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలనీ, కులగణన త్వరగా చేపట్టి, జనాభా ప్రాతిపదికగా ఆయా వర్గాలకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపు జరపాలని విజ్ఞప్తి చేశారు. గతంలోకంటే భిన్నంగా దాదాపు 45 నిముషాలసేపు ఆయన పలు సమస్యలపై శాసనసభలో మాట్లాడటం గమనార్హం. ఇదే అంశంపై చర్చలో పాల్గొన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలు నాయక్ గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ప్రతిపక్షనాయకుడిగా ఉన్న మాజీ సీఎం కేసీఆర్ కొత్త ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వకుండా ప్రజల్ని మరోసారి మోసం చేసే చేష్టలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధరబాబు మాట్లాడుతూ బీఆర్‌ఎస్, బీజేపీ సభ్యులు అర్థంతరంగా సభ నుంచి ఎందుకు వెళ్లిపోయారని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ప్యానెల్ స్పీకర్ రేవూరి ప్రకాష్‌రెడ్డి...వాళ్లను రమ్మని విజ్ఞప్తి చేయగలమే కానీ, తీసుకురాలేం కదా! అని అన్నారు.

సీనియర్ నేత కడియంపై విమర్శలా?

- పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణబ్యూరో - హైదరాబాద్

దళిత నాయకులు, సీనియర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతుంటే కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా విమర్శించడం సరికాదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తమ పార్టీకి చెందిన ఒక సభ్యుడు మాట్లాడుతుంటే 20 సార్లు మైక్ కట్ చేశారనీ, కొత్త సభ్యులు మాట్లాడుతుంటే రెచ్చగొడుతున్నారని వాపోయారు. కేసీఆర్‌ను దూషించి తెలంగాణ భాష అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అండ్ కో రేవంత్ రెడ్డి, తెలంగాణ ముద్ర, తెలంగాణ తల్లి ఇలా అన్నింటినీ మారుస్తున్నారని వాపోయారు.

ఎన్నికల 'ప్రపంచం'

2024లో 50కి పైగా దేశాల్లో ఎలక్షన్స్

- మొత్తం జనాభాలో 45 శాతం ఓట్లు ఇక్కడే
- భారత్‌లోనూ ఈ ఏడాదే ఓట్ల పండగ
- ఇప్పటికే పాక్ వంటి కొన్ని దేశాల్లో ముగిసిన ప్రక్రియ
- ఎన్నికల నిర్వహణలో భారత్‌తో సహా పలుదేశాల ప్రదర్శన దారుణం

న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 50కి పైగా దేశాల్లో ఈ ఏడాది ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రపంచం మొత్తం జనాభాలో 45 శాతం ఓట్లు ఈ దేశాల నుంచే ఉండటం గమనార్హం. భారత్‌లోనూ ఈ ఏడాదే ఎన్నికలు జరగనున్నాయి. పాక్ వంటి కొన్ని దేశాల్లో ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ ముగిసింది. అధికారం ఎవరిదనే విషయంలో తుది ఫలితాల కోసం ఎదురు చూస్తున్నది. అయితే, ఆయా దేశాల్లో ఎన్నికల నిర్వహణ ప్రక్రియకు సంబంధించి పలు అంతర్జాతీయ సంస్థలు తమ అధ్యయనాల్లో ఆందోళన వెలిబుచ్చాయి. ఇందులో భారత్‌తో సహా పలు దేశాల ప్రదర్శన అంత సానుకూలంగా లేవని వెల్లడైంది. ఈ సంస్థల వద్ద ఉన్న సమాచారం ప్రకారం.. ఈ దేశాల్లో ఎన్నికలు ఎంత స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరుగుతున్నాయో అంచనా వేస్తే, వాటిలో చాలా దేశాల్లో ప్రజాస్వామ్యం తిరోగమనంలో ఉందని తెలుస్తున్నది. కొన్ని దేశాల్లో మాత్రమే సానుకూలత ఉండటం గమనార్హం. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరగటం, అనేక దేశాల్లో ఈ సంవత్సరం ఎన్నికలు జరగటంతో.. 2024 చరిత్రలో అత్యధికంగా పోల్ అయిన ఓట్లను చూడవచ్చని అంచనాలు సూచిస్తున్నాయి.

ఈ ఎన్నికలలో ఎక్కువ భాగం ఆసియా, యూరప్, ఉత్తర అమెరికాలో కేంద్రీకృతమై ఉన్నాయి. ఆఫ్రికా, దక్షిణ అమెరికా నుంచి కొన్ని దేశాలు కూడా ఈ సంవత్సరం ఇప్పటికే తమ దేశ నాయకులను ఎన్నుకున్నాయి. ఐరోపాలోని యూరోపియన్ పార్లమెంట్‌కు మాత్రమే ఓటు వేస్తున్న, తమ దేశ ప్రభుత్వాన్ని ఎన్నుకోని దేశాలు ఎన్నికల మూడ్‌లో ఉన్నాయి.

ఆఫ్రికాలోని ద్వీపసమూహ దేశమైన కొమొరోస్ 2022 సూచికలో అత్యంత దారుణంగా ఉన్నది. వార్తా నివేదికల ప్రకారం.. ప్రెసిడెంట్ అజాలి అసోమాని జనవరిలో నాలుగోసారి తిరిగి ఎన్నికయ్యారు. ఈ పోల్‌ను ప్రతిపక్షాలు 'మోసపూరితం'గా అభివర్ణించాయి. ప్రతిపక్షాలు ఎన్నికలను బహిష్కరించటంతో ఓటింగ్ శాతం చాలా తక్కువగా 16 శాతంగా నమోదైంది.

భారత్, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌తో సహా ఉపఖండంలోని దేశాలు ఇండెక్స్‌లో మధ్యస్థంగా లేదా దిగువ భాగంలో ఉన్నాయి. సాధారణ ఎన్నికల అనంతరం పాకిస్థాన్‌లోని రెండు ప్రధాన పార్టీలు ప్రధానమంత్రి ఎవరనే దానిపై పోరాడుతున్నాయి. పోలింగ్ రోజున మొబైల్ ఇంటర్నెట్ షట్ డౌన్ కావటంతో ఫలితాలు ఆలస్యమయ్యాయి.

ఇటీవల, భారత్‌లోని చండీగఢ్‌లో జరిగిన మేయర్ ఎన్నికలో బీజేపీ అభ్యర్థిని విజేతగా ప్రకటించిన తీరుపై సుప్రీంకోర్టు తీవ్రంగా విమర్శించింది. ప్రిసైడింగ్ అధికారి బ్యాలెట్‌లను తారుమారు చేస్తున్నట్టు వీడియోలలో కనిపించింది. భారత ప్రధాన న్యాయమూర్తి దీనిని "ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం" చేయటంగా అభివర్ణించారు.

రష్యా, ఉజ్బెకిస్తాన్, ఇండోనేషియా, కంబోడియా, మంగోలియా వంటి తోటి ఆసియా దేశాలు కూడా సూచికలో సాపేక్షంగా తక్కువ స్థానంలో ఉన్నాయి. భారత్ 0.53 స్కోరుతో ఇండెక్స్ మధ్యలో ఉంది. 2012 నుంచి 2022 మధ్య న్యాయమైన ఎన్నికల సూచికలో మార్పు ఇండెక్స్‌లో భారత్ ప్రదర్శన ఆశించినంతగా లేదు. భారత్‌తో పాటు కొమొరోస్, హంగేరి, బంగ్లాదేశ్, పోలాండ్, ఎల్ సాల్వడార్ గత దశాబ్దంలో ఇండెక్స్ అత్యంత క్షీణించిన దేశాలలో ఉన్నాయి. ఉజ్బెకిస్తాన్, రొమేనియా, టోగో దేశాలు గత దశాబ్దంలో ఇండెక్స్‌లో అభివృద్ధిని కనబర్చాయి.

బీజేపీ ఎల్పీ నేతగా మహేశ్వర్‌రెడ్డి

- డిప్యూటీలుగా శంకర్, వెంకటరమణారెడ్డి
- మండలి పక్షనేతగా బీవీఎన్.రెడ్డి
- అధికారికంగా ప్రకటించిన కిషన్‌రెడ్డి, స్పీకర్, చైర్మెన్‌కు లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తర్జనభర్జనల మధ్య ఎట్టకేలకు శాసనసభలో బీజేపీ పక్ష నేతగా ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని ఆ పార్టీ నియమిం చింది. శాసన మండలి పక్ష నేతగా ఏవీఎన్ రెడ్డిని ప్రకటించింది. ఈ మేర కు బుధవారం కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి ఉత్తర్వు లు జారీ చేశారు. నియామకాలకు సంబంధించి స్పీకర్‌కు, మండలి చైర్మెన్‌కు లేఖలు పంపారు. శాసనసభలో బీజేపీ ఎల్పీ నేతలుగా పాయల్ శంకర్, కె. వెంకట రమణారెడ్డిని ఎంపిక చేశారు. బీజేపీ ఎల్పీ కార్యదర్శిగా రామారావు పటేల్‌ను, చీఫ్ విప్‌గా పాల్వాయి హరీశ్‌బాబును, విప్‌గా ధన్‌పాల్ సత్య నారాయణ గుప్తా, కోశాధికారిగా పి. రాకేశ్‌రెడ్డిని ప్రకటించింది.

నిర్మల్ నుంచి గెలుపొందిన మహేశ్వర్‌రెడ్డి గతంలో పీఆర్పీ నుంచి ప్రాతినిధ్యం వహించిన విషయం తెలిసిందే. ఆయా పదవులు పొందిన వారంతా తొలిసారి సభకు ఎన్నికయ్యారు. అసెంబ్లీలో బీజేపీకి ఎనిమిది మంది సభ్యులుండగా సీనియర్ శాసన సభ్య లు రాజాసింగ్ తప్ప మిగతా వారంద రికీ ఏదో ఒక పదవిని కట్టబెట్టడం గమనార్హం. రాజాసింగ్‌ను బీజేపీ ఎల్పీ నేతగా ప్రకటించకపోవడంపై ఆయన అసంతృప్తితో ఉన్నట్టు తెలిసింది. మండలిలో బీజేపీ పక్ష నేతగా ఏవీఎన్ రెడ్డి వ్యవహరించనున్నారు. ఈయన హైదరాబాద్- రంగారెడ్డి- మహబూ బ్‌నగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి గెలిచిన విషయం విదితమే.